నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 27 మార్చి 2025 పేజీలు 10




### నియోజకవర్గం అభివృద్ధి కోసం
# నిధులు కేటాయించాలి
## సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు సమస్యల పరిష్కారానికి సత్వరం నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీ లోని ఆయన ఛాంబర్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నూతన రోడ్ల నిర్మాణం, మురుగునీటి వ్యవస్థ, తాగునీటి నూతన పైప్ లైన్ ల నిర్మాణం, పార్కులు, స్మశాన వాటికల నిర్మాణం (మిగిలిన పనులకు) సుమారుగా 25-30 కోట్ల రూపాయల నిధులను సత్వరం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా కూకట్ పల్లి మండలం పరిధిలోని హైదర్ నగర్ గ్రామం సర్వే నెంబర్ 145,163 లలో నిర్మాణ అనుమతులను నిలిపివేసి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్దాల కాలంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా గానీ ప్రభుత్వపరమైన అన్ని అనుమతులను జారీ చేశారని, ఇటీవల కాలంలో అకస్మాత్తుగా నిర్మాణ అనుమతులను నిలిపివేశారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులపై, రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులపై నెపం వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం వివరించారు. అదేవిధంగా జేఎన్టీయూ వెనుక ఉన్న సాయి నగర్ కాలనీ వాసుల ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలని, 2014 కు ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు డబ్బులు చెల్లించేందుకు కాలనీ వాసులు సిద్ధంగా ఉన్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. అన్ని విషయాలను వివరంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి వినతి పత్రాలను సంబంధిత అధికారులకు పంపిస్తానని త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.

### ముస్లిం సోదరుల
# ఉపవాస దీక్షలు ఫలించాలి
## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే కఠిన ఉపవాస దీక్షలు ఫలించాలని. అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.చందానగర్ డివిజన్ వేముకుంటలో ముస్లిం సోదరులు అక్బర్ ఖాన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారితో ఉపవాస దీక్షను విరమింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృాఎద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామరాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుట్టలో ఇఫ్తార్ పార్టీ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్టలో బుధవారం సాయంత్రం రహీం బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లి ఖార్జున్ గౌడ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మహేష్ యాదవ్, అరుణ్ భట్, కిరణ్ గౌడ్, గణేష్, రహమాన్, అబ్దుల్లా, సోహెల్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



### పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి అధికారులకు
# ఈఎస్సిఐ కాలేజీలో శిక్షణ
## మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేసిన డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సుమారు నాలుగు దశాబ్దాల క్రితం హైదరాబాద్ లో స్థాపించబడిన ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా ద్వారా దేశంలోని వివిధ శాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వేలాది మంది ఇంజనీర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామని, ఇటీవలే ఆంధ్ర ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్ ఘర్, కేరళ, మధ్య ప్రదేశ్, మణిపూర్, రాష్ట్రాలకు చెందిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృాఎద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల్లోని కమ్యూనిటీ లెవెల్ ట్రైనింగ్ లెవెల్ -3 అధికారులకు కూడా శిక్షణ ఇచ్చామని, ప్రభుత్వం అంగీకరిస్తే తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృా ఎద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖలోని మిషన్ భగీరథలో పని చేస్తున్న అధికారులకు కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు ఇంజనీరింగ్ స్టాఫ్

మిగతా 2లో

## పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి అధికారులకు ఈఎస్సిఐ కాలేజీలో శిక్షణ

**మొదటి పేజీ తరువాయి :** కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. ఇందుకు సంబంధించిన వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క కు ఇచ్చారు . ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలోని సెంచనరీ కన్వెన్షన్ సెంటర్ లో బుధవారం 26 మార్చ్, 2025 న జరిగిన స్త్రీనిధి 12 వ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి సీతక్కకు సమర్పించిన వినతిపత్రంలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ జల్ శక్తి లోని జాతీయ జల్ జీవన్ మిషన్ ప్రధాన శిక్షణా కేంద్రంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా రిజిస్టర్ అయి ఉన్నందున తెలంగాణా లోని పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృాఎద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగంతో పాటుగా జిల్లా పరిషత్, మండల పరిషత్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరి ంగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ అభ్యర్థులకు నిపుణులతో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ తెలిపారు. 2025-26 సంవత్సరాని కి తెలంగాణ లో మొదటి దశ కింద 20 జిల్లాల్లో భ్యాచ్ కు 60 మంది చొప్పున ఒక్కో జిల్లాలో అయిదు ట్రైనింగ్స్ నిర్వహించడం వలన ఏడాదికి 12 కోట్లు ఖర్చు అవుతాయని, ఈ విధంగా రాష్ట్రం మొత్తంలో కేవలం ఒక ఏడాది కాలంలో వేలాదిమంది గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి గారికి డైరెక్టర్ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని డైరెక్టర్ శాలు వాతో సన్మానించారు. వినతిపత్రం సమర్పించిన బృాఎందంలో డైరెక్టర్ తో పాటుగా అధికారులు ఎం. రాజశేఖర రెడ్డి, అనిత అగర్వాల్, డాక్టర్ చంద్రకళ, శ్రీధర్ బాబు, లక్ష్మి కాంత రావు, డాక్టర్ పి. రాజారావు పద్మావతి, కవిత, జయ నరేష్ తదితరులున్నారు.

## ప్రభుత్వాలు మారినా
# ఆర్టీసీ కార్మికుల తలరాత మారలే

- సమస్యల పరిష్కారం కోరుతూ ఎండిని కలిసిన రాష్ట్ర కమిటీ
- 15 రోజుల్లో సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రత్యేక కార్యాచరణకు సిద్ధం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ నిరంకుశ వైఖరితో సమస్యల వలయంలో చిక్కుకున్న ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం మారితే మా జీవితాలు మారుతాయి అని ఆశించిన కార్మికులకు నిరాశే ఎదురవుతుందని ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావటానికి అహర్ని శలు కృాఎషిచేసిన ఆర్టీసీ కార్మి కులు ప్రభుత్వం ఏర్పడి 18 మాసాలు గడిచిన ఆశించిన ఫలితం దక్కలేదని అబ్రత భావానికి లోనవుతున్నారు. అదే క్రమంలో బుధవారం బస్సు భవన్ ఫేషీలో కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి,జి.అబ్రహాం వైస్ చైర్మన్, డి.గోపాల్,ఎస్.సాయిరెడ్డి అడిషినల్ జనరల్ సెక్రటరీలు, కె.మనోహార్ జాయిట్ సెక్రటరీ, ౖా.అక్బర్ అలి, స్టేట్ సెక్రటరీ లు ఆర్టీసీ ఎండిని మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలైన, 2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగ మాస్టర్ ఫే స్కేల్ ఇవ్వాలి. పే స్కేల్ జాప్యమైనచో ఐ.ఆర్ ప్రకటించాలి. ఆర్టీసీలో ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ నియామాకాలు చేపట్టాలి కార్మికుల పైన పనిభారాలు తగ్గించాలి. మహాలక్ష్మి పథకం వలన కండక్టర్లు వారికి తెలియకుండానే చిన్న చిన్న ఆరోపనలకు ఉద్యోగాలు కోల్పోతున్న విషయాలపై,మరియు బ్రీత్ ఎనలైజర్ మిషిన్ల లోపాల వలన అసలు త్రాగే అలవాటు లేని వారికి 200 రావడం ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో '0' వచ్చిన కేసులలో కూడ రిమూవల్ చేయడమే కాకుండ 3 అప్పిల్ కూడ ఇవ్వని కేసులను సమీక్షించి న్యాయం చేయాలని కోరడం జరిగింది. రిటైర్ అయిన కార్మికులకు 1 ఏప్రిల్ 22 నుండి రిటైర్ అయిన వారికి టి.బి.ఇ.ఎల్ డబ్బులు వెంటనే చెల్లించాలి చాల మంది ఈపీఎఫ్ ఓ డిమాండ్ నోటీస్ వచ్చిన వారు డబ్బాలు లేక కట్టలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పగా సానుకూలంగా స్పదించి సిపిఎం కి వెంటనే దీనికి సంభందించిన వివరా లు మోత్తం పెట్టాలని ఆదేశించారు. 2017 ఈ వేతన సవరణకు సంబందించి రిటైర్ అయిన వారికి ఫిక్షేషన్ చేసి అరియర్స్ లెక్క చేసి అరియర్స్ చెల్లించాలని అడుగగా లెక్కలు చేసి సిద్దంగా పెట్టి ఆర్థిక పరిస్థితిని బట్టి చెల్లింస్తామని హామి ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఆర్టీసీ కార్మికులపై పనిభారాలు,వేదింపులు, కక్షసాదింపులు,కనీస సౌకర్యాలపై, ఎం.వి.యాక్ట్ ను అతిక్రమించి డ్యూటీలపైన,అక్రమ సస్పన్షన్లు,అక్రమ ట్రాన్స్ఫర్స్, సీనియర్స్ ను కాదని వారికి అనుకూలమైన జూనియర్స్ కు ఓడి డ్యూటీలు,డ్యూటీల రోజు వారి బుకింగ్ విషయంలో పక్షపాత్ చూవుతూ అక్రమాలకు పాల్పడుతు ,క్షేత్ర స్థాయిలో సర్వే చేసి సరిపడ రన్నింగ్ టైం,బస్సుల కండీషన్ మెరుగుదల,నైట్ అవుట్ సర్వీసుల వద్ద రెస్ట్ రూంల సౌకర్యం,ట్విట్టర్ లో ప్రతి పిర్యాదు పైన చర్యలు తీసుకోవడం, గ్యారేజీ కార్మికుల సమస్యలు, ప్రొడక్షన్ యూనిట్లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు,బస్సు పాస్ సెక్షన్ లో సీనియర్స్ ను కాదని జూనియర్స్ ను తీసుకోవడం,డిపో మెనేజర్ ఆఫీస్లో అకౌంట్స్ విభాగంలో పాత విధానం కొనసాగించాలానే సమస్యలను ఆయన దృాఎష్టికి తీసుకెళ్లారు. జె.బి.యస్.కార్గో పాయింట్ లో అక్రమ సస్పెన్షన్స్ తదితర పెండింగ్ కేసులను సమీక్షించి న్యాయం చేయాలని కోరడమైనది. పై సమస్యలను 15 రోజుల రోజుల లోవు పరిష్కారం చేయనిచి టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి సి రాష్ట్ర కమిటీ ప్రత్యక్ష ఉద్యమ కార్యచరణ చేపట్టాలని నిర్ణయించిన విషయం ఎండి దృాఎష్టికి తీసుకెళ్లారు.

## పండుగలన్నీ కూడా అందరూ కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ముస్లింలు జరువుకొనే అతి పెద్ద పండుగ రంజాన్. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను పాటించిన అనంతరం భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవడం ఆనవాయితగా వస్తుందని, పండుగలన్నీ కూడా అందరూ కులమతాలకు అతీతంగా మత సామరస్యంతో జరువుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీయా బేగం, 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బిక్కన్ షా ఈద్ ముబారక్ రంజాన్ తోఫా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారి దంపతులకు రంజాన్ తోఫా శుభాకాంక్షలు తెలియజేశారు.



## గబ్బిలాల్‌పేటలో మహిళ అదృశ్యం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః గబ్బిలాల్‌పేటకు చెందిన కె మంజుల (46) అనే మహిళ అదృశ్యమైంది. ఎస్‌హెచ్‌ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం...జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని గబ్బిలాల్ పేట్‌లో కొత్తపల్లి మంజుల (46) భర్త, కూతురు, కుమారుడితో కలిసి నివసిస్తున్నారు. గత 3 సంవత్సరాలగా మంజుల మానసిక వ్యాధితో బాదపడుతుంది. 25న ఉదయం 9 గంటల సమయంలో ఆమె భర్త, కుమారుడు ఇద్దరు డ్రైవింగ్ పనికి వెళ్లారు. కూతురు స్కాలర్‌షిప్ దరఖాస్తు కోసం వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉన్న మంజుల ఇంటి నుంచి బయటకు వెళ్లింది. రాత్రి వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టు పక్కల , తెలిసిన వారి వద్ద వెతికిన ప్రయోజనం లేకపోయింది. కూతురు కొత్తపల్లి ఇందుమతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గత వారం క్రితం కూడా ఇలానే ఇంటి నుంచి వెళ్లి యాదగిరి గుట్టలో కనిపించందని తెలిపారు. ఆమె ఆచూకి తెలిసిన వారు జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ సైదయ్య తెలిపారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఐక్య కార్యచరణ కమిటీ బృందం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు,తాము చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలియజేసి భూములను రక్షించేందుకు సహాకారం అందించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కా: జాన్ వెస్లీని విద్యార్థులు కోరారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ యూనివర్శిటీ చెందిన కంచె భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం మరియు వృాఎక్షజాలం నశించి, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఇప్పటికీ యూనివర్శిటీ భూములను యూనివర్శిటీకి చెందినవిగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్స్ చేయించలేదని వారికి చెందిన భూములను వారికే అప్పజెప్పాలని కోరారు. నాడు చంద్రబాబు ప్రభుత్వం భారత్ స్పోర్ట్స్ సంస్థకు కేటాయించిన ఈ 400 ఎకరాలు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని కానీ నేడు అదే కాంగ్రెస్ మళ్ళీ విక్రయించాలని చూస్తోందని అన్నారు. యూనివర్శిటీలో విక్రయాలు చేయడం లేదని అసెంబ్లీలో మంత్ర శ్రీధర్ బాబు ప్రకటన చేసిన అక్కడ విక్రయించాలనుకుంటున్న భూములకు కనెక్ట్ చేస్తూ టెండర్లు పిలిచి రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే నిర్మాణాలు నిలువుదల చేయాలని అన్నారు. విద్యార్థులు పోరాటానికి తమ మద్దతు ఉంటుందని అఖిల భారత స్థాయిలో తమ పార్టీ ఎం.పి.లతో కేంద్ర మంత్రులు దృాఎష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్తామని తెలిపారు.విద్యార్థులు వెనక్కి తిరిగి చూడకుండా తమ పోరాటాన్ని భవిష్యత్ తరాలకు ఈ భూములు దక్కేందుకు పోరాటాని కోనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ ఆందోళనను దేశంలోని అన్ని యూనివర్సిటీలకు విస్తరిస్తామని అన్నారు.

## సమస్యల వలయంలో బిఎన్‌రెడ్డినగర్ శివారు కాలనీలు రోడ్లు, డ్రైనేజీ లేక అవస్థలు

- అభివృద్ధి విషయంలో సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్, బిజెపి కాలనీల నాయకుల విమర్శల పర్వం
- కాలనీలలో నాయకులు ఎక్కువ అభివృద్ధి తక్కువ అంటున్న కాలనీల వాసులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలు సమస్యలు వలయంలో చిక్కుకున్నాయి. రోడ్లు, డ్రైనేజీ లేక కాలనీల వాసులు అవస్థలు పడుతున్నారు. కాలనీలు ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా కూడా కనీస మౌళిక సదుపాయలు కల్పించడంలో అధికారులు, ప్రజా ప్రతినిదులు విఫలమయ్యారని కాలనీల వాసులు వాపోతున్నారు. ఈ విషయం శివారు కాలనీల ప్రతినిధులు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించుకున్నారు. అయిదేండ్లు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి డ్రైనేజీ సమస్యను పరిష్కరించలేదు అని ఒకరంటే, శివార్లలో కొంత మేరకైనా సమస్యలు పరిష్కార మయ్యాయంటే ఎమ్మెల్యే ద్వారానే అయ్యాయని మరొకరు అన్నారు. సమస్యల విషయంలో ప్రారంభమైన చర్చ చివరకు కాలనీలలో ఎవరెంత వసూలు చేస్తున్నారు, ఎవరు రాజకీయ నాయకుల ప్రచారాలు చేస్తున్నారు అంటూ విమర్శల వరకు సాగింది. అభివృద్ధి విషయంలో ఒక ఎమ్మెల్యేనే చేయడం లేదు అనడంలో అర్థం లేదని, కార్పోరేటర్, ఎంపి కూడా ఉన్నారుగా వారిని ఎందుకు ప్రశ్నించడం లేదంటు మరి కొందరు ప్రశ్నిస్తు విమర్శల పరంపర కొనసాగించారు. ఏది ఏమైనా అభివృద్ధి విషయంలో విమర్శలు కాకుండా కాలనీల వాసులంతా ఐక్యంగా ఉండి శివారు కాలనీలకు కావాల్సిన కనీసమౌళిక సదుపాయలు కల్పించుకోవడం కోసం పోరాడితే బాగుంటుందని కాలనీల వాసులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# గీతంలో మాలిక్యులర్ డాకింగ్ పై కార్యశాల, ఆసక్తి గలవారు ఏప్రిల్ 7లోగా పేర్లు నమోదు చేసుకోవాలి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'మాలిక్యులర్ డాకింగ్ అండ్ వర్చువల్ స్క్రీనింగ్'పై ఒక రోజు ఆచరణాత్మక కార్యశాలను ఏప్రిల్ 11ననిర్వహించ నున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనేవారికి ప్రముఖమాలిక్యులర్ మోడలింగ్ సాఫ్ట్ వేర్ అయిన మోల్ సాఫ్టను ఉపయోగించి కంప్యూటేషనల్ డ్రగ్ డిస్కవరీలో లోతైన అవగాహనను కల్పించడంతో పాటు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడానికి రూపొందించినట్టు ఆయన తెలియజేశారు. మాలిక్యులర్ డాకింగ్ అండ్ వర్చువల్ స్క్రీనింగ్ పరిచయం, డాకింగ్ మోడల్స్ యొక్క ఆప్టిమైజేషన్ అండ్ వాలిడేషన్, డ్రగ్ డిస్కవరీలో రియల్–వరల్డ్ కేస్ స్టడీస్ వంటి ముఖ్య అంశాలపై ఈ కార్యశాలలో తర్ఫీదు ఇస్తామన్నారు.పుణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ లో అప్లికేషన్ సైంటిస్ట్ ఆదిత్య మిశ్రా ఈ కార్యశాలలో ప్రధాన శిక్షకుడిగా పాల్గొంటారని తెలిపారు. అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, కంప్యూటేష నల్ డ్రగ్ డిస్కవరీలో నిమగ్నమైన నిపుణుల కోసం దీనిని రూపొందించామని,కేవలం 30 మంది కి మాత్రమే పాల్గొనే వీలుంటుందని ప్రిన్సిపాల్ స్పష్టీకరించారు.ఆసక్తి గలవారు ఏప్రిల్ 7వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రుసుము తదితర వివరాల కోసం డాక్టర్ ఎలగం దుల సతీష్,82394 77935 ,%వశ్రీఖస్త్రుఱఅఎస్త్రఱ్ఖఎ.వఎబ% లేదా డాక్టర్ విన్యాస్ మాయాసా,99491 23037,%జఝఖఝఖఎ స్త్రఱ్ఖఎ.వఎబ% లను సంప్రదించాలని సూచించారు.



ఓయూలో గీతం అధ్యాపకుడి పుస్తకావిష్కరణ గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.డి.ప్రభాకర్ పరిశోధనా పుస్తకం 'భారతీయ భాషల సామాజిక–ఆర్థిక ఆకృతి'ని ఆవిష్కరించినట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని భాషాశాస్త్ర విభాగం నిర్వహించిన ప్రతిష్టాత్మక 13వ అంతర్జాతీయ తెలుగు భాషాశాస్త్ర సదస్సులో, భారత భాషాశాస్త్ర పండితుల సంఘం పూర్వ అధ్యక్షుడు ప్రొఫెసర్ గారపాటి ఉమామహేశ్వర రావు, ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, భారతీయ భాషల కేంద్ర సంస్థ అధ్యక్షుడు మాఢభూషి సంపత్ కుమార్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్టు తెలియజేశారు.జర్మనీలోని ప్రఖ్యాత ప్రచురణల సంస్థ లింకం జీఎమ్ బీఎచ్ యూరోపా ప్రచురించిన ఈ పుస్తకం అంతర్జాతీయ గుర్తింపు పొందిందని, ఇటీవల హైడెల్ బర్గ్ విశ్వవిద్యాలయ గ్రంథాలయం, జర్మనీలోని పలు జాతీయ గ్రంథాలయాలో దీనిని ప్రతులను ఉంచినట్టు వివరించారు. భారతీయ భాషల సామాజిక–ఆర్థిక ప్రొఫైలింగ్, సామాజిక–ఆర్థిక అభివృద్ధిలో భాష పోషించే కీలక పాత్రను ఈ పుస్తకం అన్వేషిస్తుందన్నారు. లోతైన పరిశోధన, గణాంక విశ్లేషణ ద్వారా, ఆధునిక సమాజాలలో ఆర్థిక వృద్ధికి భాష ఎలా కీలకమైన చోదకంగా పనిచేస్తుందో రచయిత వివరించినట్టు తెలిపారు. ఆర్థిక కార్యకలాపాలు,సంపద ఉత్పత్తిని మెరుగు పరచడానికి స్థానిక భాషలను పారిశ్రామిక రంగాల లో అనుసంధానించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ, భాష, ఆర్థిక వ్యవస్థల మధ్య లోతైన సంబంధాన్ని ఈ అధ్యయనం ప్రస్ఫుటీకరించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఐడియల్ లేక్ 5కే, 10కే రన్‌కు అశోకా వన్ మాల్ ఆతిథ్యం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అశోకా డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ వెంచర్ అయిన అశోకా వన్ మాల్, ఈ నెల 29న ఐడియల్ లేక్ 5కే, 10కే రన్‌ను నిర్వహించనుంది. ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ పరుగు పోటీ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, పరుగు సంస్కృతిని బలోపేతం చేయడమే లక్ష్యంగా చేపట్టింది. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యంపై అవగాహన సెషన్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ సెషన్‌లో మారథాన్ రన్నర్ మరియు అర్థ సమర్థ కన్సల్టెన్సీ సహ వ్యవస్థాపకురాలు ప్రియాంక సజ్జా, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ విశాఖ పాల్గొని, ఆరోగ్య పరిరక్షణ, ఓర్పు శిక్షణ, శారీరక దృఢత్వం తదితర అంశాలపై విలువైన విషయాలను పంచుకోనున్నారు.ఈవెంట్‌లో గర్భాశయ క్యాన్సర్ నివారణ, హెచ్ పి వి టీకా, ఋతు పరిశుభ్రత వంటి ఆరోగ్య సమస్యలపై చర్చ జరగనుంది. అశోకా వన్ మాల్ సమాజంలో ఆరోగ్య అవగాహన పెంచేందుకు కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు. అశోకా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, ఐడియల్ లేక్ 5కే,10కే రన్ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే గొప్ప వేదిక. ఫిట్‌నెస్ పరంగా ప్రజలు చైతన్యం పొందడాన్ని చూడటం సంతోషకరం" అన్నారు.ప్రియాంక సజ్జా మాట్లాడుతూ, "పరుగు అనుభవం శారీరక, మానసిక స్థాయిలో మార్పు తెస్తుంది. ఈవెంట్ ద్వారా ప్రజలు కొత్త లక్ష్యాలను నిర్ణయించుకోగలరు" అని తెలిపారు.డాక్టర్ విశాఖ మాట్లాడుతూ, "చురుకైన జీవనశైలి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రన్నింగ్ ఈ మార్గంలో కీలక పాత్ర పోషిస్తుంది" అన్నారు.అశోకా వన్ మాల్ ఆరోగ్య, వెల్‌నెస్ కార్యక్రమాల్లో ముందంజలో ఉందని, ఐ డి ఎల్ లేక్ 5కే, 10కే రన్ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# చాణక్యపురి కాలనీలో ప్రభుత్వ స్థలాలను కాపాడాలి - కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రభుత్వ స్థలాలను కాపాడాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. బుధవారం ఆయన, అధికారులతో కలిసి చాణక్యపురి కాలనీలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా పలు ప్రదేశాలలో పార్కు లు, ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయ ని, వీటిని కాపాడి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస్, ఎస్ ఓ సంగీత, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఉత్పత్తులను విడుదల చేయనున్న

## నిస్సాన్ మోటార్ ఇండియా ▸▸ 5- సీటర్, సి-ఎస్ యూవీ సరికొత్త 7- సీట్ల బి-ఎమ్ పివి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : నిస్సాన్ మోటార్ ఇండియా తమ ప్రస్తుత లైనప్లో సరికొత్త 7 సీట్ల బి–ఎంపివిని ప్రకటించింది. జపాన్ యోకోహామాలో ఇటీవల ముగిసిన గ్లోబల్ ప్రొడక్ట్ షోకేస్ ఈవెంట్ లో కంపెనీ భారత్ లో రెండు కొత్త ఉత్పత్తులను ప్రదర్శించింది. న్యూ నిస్సాన్ మాగ్నైట్ నేతృత్వంలోని బి–ఎస్ యూవీ సెగ్మెంట్ లో ప్రస్తుతం ఉన్న వాటాకు అదనంగా బి–ఎంపివి సి–ఎస్ యూవీ సెగ్మెంట్లు వంటి అన్ని అధిక–వృద్ధి సెగ్మెంట్లలో ఉత్పత్తులను అందించడానికి భారత వ్యాపారం తన కొత్త ఉత్పత్తులను పునర్నిర్మించ డానికి కంపెనీ ప్రణాళికలకు అనుగుణంగా ఇది ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశ మార్కెట్లో నిస్సాన్ తన ఉనికిని బలోపేతం చేస్తూ, దేశీయ పనితీరును పెంచుతుంది. ఎగుమతులను విస్తరిస్తుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో విడుదల కానున్న సరికొత్త 7 సీట్ల బి–ఎంపివి (మల్టీ పర్పస్ వెహికల్)ను మొదటిసారిగా గ్లోబల్ రివీల్ చేయడంతో నిస్సాన్ ప్రణాళికాబద్ధమైన ఉత్పత్తి దాడి ప్రారంభమైంది. దీని తరువాత 2026 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో గతంలో ప్రకటించిన 5–సీటర్ సి–ఎస్ యూవీ(కాంపాక్ట్ స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్) వస్తుంది. కంపెనీ భారతీయ ప్రేక్షకుల కోసం రెండు సరికొత్త టీజర్లను పంచుకుంది, ఇవి రెండు వాహనాల అభివృద్ధి టైమ్లైన్లను ధృవీకరిస్తాయి. నిస్సాన్ మోటార్ ఇండియా 2026 ఆర్థిక సంవత్సరం నాటికి బి / సి, డి–ఎస్ యూవీ విభాగాలలో భారతీయ కస్టమర్ల కోసం 4 ఉత్పత్తులను కలిగి ఉంది. సి–ఎస్ యూవీ భారతదేశంలో సెగ్మెంట్ ను దెబ్బతీసే విధంగా రూపొందించబడింది. అత్యాధునిక అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో దీన్ని అందించనున్నారు. మరో ఐకానిక్ నిస్సాన్ ఎస్ యూవీ స్ఫూర్తితో రూపొందించిన ఈ కొత్త సి–ఎస్ యూవీ నిస్సాన్ పెట్రోల్ నుంచి డిజైన్ ను అందుకుంది. ఈ సి–ఎస్ యూవీ నిజమైన నిస్సాన్ ఎస్ యూవీ డిఎన్ఎను అందిస్తుంది. నిస్సాన్ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన అదే బలమైన విశ్వసనీయత, ప్రీమియం హస్తకళ సాంకేతికతను అందిస్తుంది.



స్పష్టమైన ఉనికితో సి–ఎస్ యూవీ అధిక అప్రోచ్ డిపార్చర్ యాంగిల్ ను అందిస్తుంది, ఇది భారతీయ రహదా రి పరిస్థితులకు సరైన సహచరిగా మారుతుంది. మరోవైపు నిస్సాన్ 7–సీటర్ బి–ఎమ్ పివి దాని ప్రధాన కస్టమర్ కు సాటిలేని విలువ, నాణ్యత సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ విభాగంలో వారి కొనుగోలును గరిష్టంగా పెంచాలనుకునే విలువ స్పృహ ఉన్న వినియోగదారులు నడుపుతారు. నిస్సాన్ బి–ఎమ్ పివి నిస్సాన్ యొక్క ప్రత్యేకమై న డిజైన్ ఫిలాసఫీకి ప్రత్యేకమైన కండరాల స్టైలింగ్ ను అందిస్తుంది. డ్రైవింగ్ ఆనందానికి భంగం కలగకుండా అన్ని వరుసల్లో ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా దీన్ని రూపొందించారు. నిస్సాన్ భారతదేశం నుండి వార్షిక దేశీయ అమ్మకాలు ఎగుమతులు రెండింటిలోనూ 100,000 యూనిట్ల ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యానికి మద్దతుగా, కంపెనీ చెన్నైలోని అలయన్స్ జెవి ప్లాంట్లో రెండు కొత్త ఉత్పత్తులను స్థానికంగా తయారు చేస్తుంది. ఇక్కడ తయారయ్యే ప్రతి వాహనం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణం గా, దేశీయ,అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణం గా ఉండేలా ఈ విధానం దోహదపడుతుంది. నిస్సాన్ మాగ్నైట్ విజయం ఆధారంగా నిస్సాన్ కొత్త సి–ఎస్ యూవీని ప్రవేశపెట్టింది, ఇది దేశంలో తయారు చేయబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేయబడుతుంది. ఈ 5–సీటర్ సి–ఎస్ యూవీ చెన్నై ప్లాంట్ నుండి 'వన్ కార్, వన్ వరల్డ్' వ్యూహాన్ని అనుసరించిన రెండవ మోడల్ అవుతుంది, ఇది దేశీయ అంతర్జాతీయ మార్కెట్ల లో తన ఉనికిని విస్తరించడానికి నిస్సాన్ యొక్క నిబద్ధతను బలపరుస్తుంది.

## విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తా

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 26) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని మహదేవ్‌పూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు బోడంపాటి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొందుర్గు మండల పరిధిలోని లాలపేట్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం రెండు టేబుల్ ఫ్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాధ్యాయులు భోధించిన పాఠ్యంశాలను శ్రద్ధగా విని బాగా చదవాలని అన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE CUM FAMILY JUDGE AT. MAHABUBNAGAR**
O.S.No. 22 of 2024
Between:
Sri Itteboiena Rajkumar Yadav and another
... Plaintiff/s/Petitioners
AND
Sri Rajesh Tirumalaraju
...Defendant/Respondent
**DEFENDANT/RESPONDENT: Sri Rajesh Tirumalaraju S/o Ramaraju Tirumalaraju, age 43 years, OCc: Business, R/o. Flat No: 506, Violet BlockMy Home Rainbow Apartments, Shaikpet, Hyderabad - 500008.** Please take notice that the Plaintiff/petitioner filed above Suit against the Defendant for SUIT FOR REDEMPTION OF MORTGAGE PROPERTY, the said posted to 10-04-2025, for your appearance. You the Defendant/ Respondent directed you appear before this Hon'ble court, on 10- 04-2025, at 10-30 AM either in person or through an advocate duly instructed by you, failing which the matter will be adjudicated accordance to Law.
(By order of the court)
**Sd/- N. SHASHI KANTH**
**Advocate**
**H.No 8-6-58 Padmavathi Colony Mahabubnagar. Telangana State**
**Cell. 9912192786, 8328312481**

# నేడు కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నిక

కూకట్ పల్లి మేజర్ న్యూస్: రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు కూకట్ పల్లి కోర్టు బార్ సోసియేషన్ కు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు పోలింగ్ జరగనుండగా బార్ సోసియేషన్ లో సభ్యత్వం కలిగిన 720 సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, లైబ్రరీ సెక్రటరీ, లేడీ రిప్రజెంటేటివ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ పదవితో సహా ఏడు కార్యవర్గ సభ్యుల పదవుల కోసం గాను 36 మంది బరిలో నిలిచారు. ఏడాది పదవీకాలంకు గాను ఆశావాహ్నులు ఎవరికివారుగా గెలిచేందుకు ముమ్మర ప్రచారం సాగిస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు గేట్ టూ గేదర్ కార్యక్రమాలతో పాటు తమకు అవకాశం కల్పిస్తే కోర్టులో పలు సౌకర్యాలు కల్పిస్తామని హామీలతో ఆకట్టుకునేందుకు ఒకరికి మించి మరొకరు ఎత్తులకులకు పై ఎత్తులు వేస్తూ సాధారణ ఎన్నికలను తలపిస్తుండడంతో సర్వ త్రా ఆసక్తి నెలకొంది.

# రాష్ట్రాలు ఆర్థిక స్వావలంబన సాధించాలంటే...

# నిధుల్లో రాష్ట్రాల వాటా పెరగాలి




- మండ్యా విశ్వవిద్యాలయం (కర్ణాటక) వీసీ ప్రొ. కె. శివచితప్ప
- రాష్ట్రాలు ఆర్థిక స్వావలంభన సాధించాలి అంటే ఎఫ్.ఆర్.బి.ఎం. పరిమితి పెంచాలి :
- హెచ్.సి.యూ. అధ్యాపకులు డా. చిట్టేది కృష్ణా రెడ్డి
- అంబేద్కర్ వర్శిటీలో ముగిసిన వికేంద్రీకరణ, అభివృద్ధి ఆర్థిక స్థితిగతులు జాతీయ సదస్సు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ, ఆర్థిక శాస్త్ర విభాగం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఐసీఎస్ఎస్ఆర్ (ఎస్.ఆర్.సి.)ఆధ్వర్యంలో భారతదేశంలో ఆర్థిక సమాఖ్యావాదం -వికేంద్రీకరణ, అభివృాఎద్ధి ఆర్థిక స్థితిగతులుఅనే అంశంపై జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి మండ్యా విశ్వవిద్యాలయం (కర్ణాటక) ఉపకులపతి ఆచార్య కె. శివచితప్ప ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రొ. శివచితప్ప మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటు న్నాయని,రాష్ట్రాలు ఆర్థిక స్వావలం భన సాధించాలి అంటే కేంద్రం అందించే నిధుల్లో రాష్ట్రాల వాటా పెంచాలని సూచించారు. దేశంలో నెలకొన్న అసమానతలను దృాఎష్టిలో పెట్టుకొని ప్రణాళికా సంఘం ఇచ్చిన సూచనల ప్రకారం ఆర్థిక సంఘం ఆ దిశగా ప్రయత్నాలు చేస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్త పర్చారు.కార్యక్రమం లో ఐసీఎస్ఎస్ఆర్ (ఎస్.ఆర్.సి. హైదరాబాద్) డైరెక్టర్ ప్రొ.బి. సుధాకర్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రొ. సుధాకర్ మాట్లాడుతూ దేశంలోని విశ్వవిద్యాలయాల్లో అనేక పరిశోధనలు కొనసాగుతున్నాయని, పైశోధనలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని ఐసీఎస్ఎస్ఆర్ అందిస్తోందని వివరించారు. ఐసీఎస్ఎస్ఆర్ వెబ్ సైట్ లోకి వెళ్లి అవసరమైన పరిశోధక ప్రాజెక్ట్ లను ఎంచుకొని దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పరిశోధనలు, సెమినార్లు, సదస్సులకు ఆర్థిక సహకారాన్ని పూర్తి స్థాయిలో అందిస్తున్నామని ఈ అవకాశాన్ని అన్ని యూనివర్సిటీలు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు.దేశంలో నెలకొన్న ఆర్థిక అసమాన తలను 16 వ ఆర్థిక సంఘం తొలగిస్తుందని, దక్షణాది రాష్ట్రాలకు న్యాయ పరంగా రావాల్సిన ఆర్థిక కేటాయింపులు చేసేలా ఆర్థిక సంఘం సిఫారసులు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ జి. పుష్పా చక్రపాణి మాట్లాడుతూ,సమాజం లోని అన్ని వర్గాలకు అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉన్నత విద్యా అవకాశాలు కల్పిస్తోందని, గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు సేవలు అందిస్తుదన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ సదస్సులో దేశ వ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల నుంచి ఆర్థిక శాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థులు, పలు విశ్వవిద్యాలయాల అధ్యాపకులు పాల్గొని తమ తమ పరిశోధక పత్రాలను సమర్పించారన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.యల్.విజయ కృాఎష్ణా రెడ్డి; సామాజిక శాస్త్రాల విభాగ డీన్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డా. చిట్టేడి కృాఎష్ణారెడ్డి అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలకు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని, రాష్ట్రాల అభివృా ఎద్ధి ప్రణాళికలకు ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి సహకరించట్లేదని, ఈ అంశాన్ని దృాఎష్టిలో ఉంచుకొని ఎఫ్.ఆర్.బి.ఎం. పరిమితిని 3 శాతం నుంచి కేంద్రం మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ డాక్టర్ కె కృాఎష్ణారెడ్డి సదస్సు నిర్వహణ ఆవశ్యకతను వివరిస్తు రెండు రోజుల సదస్సు రిపోర్ట్ ను సభకు సమర్పించారు. రెండు రోజుల సదస్సులో పలు విద్యాసంస్థల నుంచి 120 పరిశోధక పత్రాలను సంర్పించారని ఆయన పేర్కొన్నారు. సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాల ఆర్థిక విభాగ అధ్యాపకులు, పలు విభాగాల అధిపతులు, డైరెక్టర్లు, డీన్లు, ఆయా శాఖల అధిపతులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపాదన శాశ్వితం కాదు! : గరికపాటి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని గరికపాటి అన్నారు...తల్లిదండ్రులు ఒకరిపై ఒకరు ప్రేమగా ఉంటే వారి సంతానం కూడాప్రేమగా పెరుగు తారని అన్నారు.కాల చక్రం తిరుగుతున్నదని హిందూమతానికి ఉమ్మడి కుటుంబాలకు మంచి రోజులు వస్తున్నాయని అన్నారు.ఆర్థిక షరతులు భార్యాభర్తల మధ్య ఉండటం దౌర్భాగ్యమన్నారు. మన పద్యనాటకాల్లోని పద్యాలు మన జీవితాల్లో నైతికత పెరుగుతుందని గరికపాటి అన్నారు. కర్తవ్యాలు చేయాలని తల్లిదండ్రులు అనుసరిస్తేనే పిల్లలు అనుసరిస్తారని అన్నారు.నాటక పద్యాలు తల్లిదండ్రులను పిల్లలను కలుపుతాయని అన్నారు. నాన్న స్వరం పెంచాలని కుటుంబాల్లో తండ్రి పాత్ర తక్కువ అవుతుందని గరికపాటి హెచ్చరించారు.కంపోసింగ్ ట్యూన్ ఇచ్చిన తరువాత పాటలు రాయడం సినిమాల వల్ల సినిమా సాహిత్యం తగ్గిపోతుందని అన్నారు.ఆంధ్రపద్యమే తనను కోటిన్నర ప్రజల్లో తనను ఒక్కడిగా నిలిపిందని అన్నారు.నాటకాలను బాలలకు చూపాలని అన్నారు.సత్య హరిశ్చంద్ర ; చింతామణి తదితర నాటకాలు మనుషుల్లో మార్పు వస్తుందని అన్నారు.డబ్బు ముఖ్యమే కాని మంచి మనసు ముఖ్యమని అన్నారు.భారతంలో పడక సీను గొప్ప సందేశమని అన్నారు.పశువులకు తిన్నది పుష్టి మనుషలకు తోడుగా మనుషులు ఉంటే అది పుష్టి అన్నారు.ఉద్యోగం సంపాదన దాచుకోవాలని ఈఎమ్ఐ లకు జీతం అంతా ఖర్చు చేస్తే ఉద్యోగం పోతే జీవితాలు తారుమారు అవుతున్నాయని గరికపాటి పేర్కొన్నారు.క్రి ష్ణా నాట్యా మండలిఆధ్వర్యంలో త్యాగరాయగాన సభలో గరికపాటి సందేశ ప్రసంగం ప్రవచన వేడుక జరిగింది.

## నేడే గొప్ప ప్రారంభం స్వీట్ వన్ షాప్

### నిజాంపేట్ లో ప్రముఖ సినీనటి నాగళ్ళ అనన్యచే ప్రారంభం
### ప్రత్యేక ఆఫర్ 199 రూపాయలకే కిలో స్వీట్
### మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ నారాయణ వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నిజాంపేట్ లో స్వీట్ వన్ షాప్ ప్రముఖ సిటీ సినీనటి నాగళ్ళ అనన్య చే ప్రారంభిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ నారాయణ మాట్లాడుతూ... తమ షాపులో సాంప్రదాయ రుచితో కూడిన అన్ని రకాల స్వీట్లు కాకినాడ కాజా మడత కాజా, లడ్డు జిలేబి అరిసెలు అదేవిధంగా ప్రారంభోత్సవం సందర్భంగా 199 రూపాయలకే కిలో స్వీట్ అందిస్తున్నామని మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. మా స్వీట్ వన్ షాప్ లో స్వచ్ఛతకు నాణ్యతకు మన్నికైన సీట్లను అందిస్తామన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజాంపేట్ ప్రజలు హాజరుకావాలని మేము పెట్టిన ఆఫర్ ని అందుకోవాలని ఆయన కోరారు.

## పాస్టర్ ప్రవీణ్ మరణంపై సిబిఐతో విచారణ జరిపించాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృాఎతి పై సిబిఐతో విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం హైదర్ గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.. పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటు అని ఆవేదన చెందారు. రాజమండ్ర నుంచి కొవ్వూరు వెళ్తున్న ప్రయాణంలో ఈ దుర్ఘటన జరగడం బాధాకరమన్నారు. గత కొన్ని నెలలుగా తనకు వివిధ శక్తుల నుంచి అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తున్నట్లు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశాడని అన్నారు. ఫిర్యాదు పై స్పందించని పోలీసులు ప్రవీణ్ ను కాపాడడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ దుర్ఘటనను ఏపీ ప్రభుత్వం ప్రమాదంగా చిత్రీకరిస్తున్న నేపథ్యంలో తమకు అనుమానంగా ఉందని చెప్పారు. కనుక సమగ్ర విచారణ కోసం సిబిఐతో విచారణ జరిపించాలని తాము హోమ్ మినిస్టర్ అమిత్ షాను కోరనున్నట్లు చెప్పారు. ఈ దుర్ఘటనలో తెలంగాణ ప్రభుత్వం సైతం కల్పించుకొని పాస్టర్ ప్రవీణ్ కు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తనకు న్యాయం జరగని పక్షంలో క్రైస్తవ సంఘాలు తమ ఆందోళనలను మరింత ఉధృాఎతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిషప్ భాస్కర్ ముల్కల, సీనియర్ అడ్వకేట్ సుధీర్ కుమార్, పాస్టర్ శ్రీకాంత్, బిషప్ సింగం తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం వేడుకలు మంగళవారం కె ఎస్ ఆర్ ముఖ్య అనుచరుడు మన్నే మహేష్ యాదవ్ శ్రీవీణ దంపతుల గృాఎహమునందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కె ఎస్ ఆర్ అభిమానులు సన్నిహితులు విచ్చేసి కళ్యాణం ధరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయి- కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :స్వర్గీయ బైగల్ల బాబయ్య పోన్నమ్మ ల జ్ఞాపకార్థకంగా బాటసారిలకు వేసి వితాపాన్ని తీర్చేందుకు చంపపేట్ చౌరస్తా లో బైగల్ల రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ సామర్ రమణారెడ్డి తో కలిసి స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సభ్యులు, కాలనీ వాసులు మహిళలు అందరు కలసి ఇటువంటి సేవా కార్యక్రమాలు గత 13 సంవత్సరాలు గా, చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇటువంటి సేవ కార్యక్రమాలకి వారి సహాయ సహకారాలు అందించటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమం లో బైగల్ల రవీందర్ సోదరులు అశోక్, జగదీశ్వర్, మాతంగి నరసింహ, మాతంగి యాదగిరి, యాచారం ఈశ్వర్, పాశం శ్రీశైలం, ఆనంద్ నాయుడు, వెంకట్ నారాయణ, జగదీష్, బిజెపి సీనియర్ నాయకులు పాశం శ్రీశైలం, రాంపురం శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిల్లు ఆమోదించి చలో ఢిల్లీ అంటే ఊరుకోం...

▶▶ రిజర్వేషన్ల అమలుకు జీవో జారీ చేయాలి ▶▶ చట్టం చేసి చేతులు దులుపుకుంటే న్యాయం జరగదు ▶▶ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని వదలం ▶▶ తమిళనాడు, బీహార్ ప్రభుత్వాల విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాలి ▶▶ వచ్చే నెలలో 40 కుల సంఘాలతో చలో ఢిల్లీ చేపడుతాం ▶▶ ప్రభుత్వ భూములు అమ్మ రాదు ▶▶ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి ▶▶ ప్రభుత్వ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలి ▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 29 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ అలాగే స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ రెండు బిల్లులు పాస్ చేయడం చారిత్రాత్మకమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. ఈ బిల్లు అమలు వెంటనే చేపట్టాలని అలాగే ప్రభుత్వ భూములను అమ్మకుండా ప్రభుత్వ హాస్టళ్ళకు గురుకులాల స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ బిల్లుకు అఖిలపక్ష మద్దతు కోసం భవిష్యత్ కార్యాచరణ అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ బీసీ బిల్లులకు చట్ట రూపం దాల్చిన ప్రభుత్వం వెంటనే రెండు జీవోలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా బిల్లులను కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తే సహించమని ఆగ్రహించారు. బీహార్, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధాన ప్రక్రియను ఇక్కడ కూడా పాటించాలని కోరారు. బీహార్ లో, తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు కొందరు కోర్టు వెళ్లారన్నారు. అప్పుడు సుప్రీంకోర్టు రిజర్వేషన్లను కొట్టివేస్తే , రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ చేసిందనీ గుర్తు చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రక్షణ కల్పించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్లో పెట్టకుంటే బీసీ సంఘం నేతలు వెంటాడుతారని హెచ్చరించారు. ప్రభుత్వ గురుకుల హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రభుత్వ భూములను అన్ని పాలన చేస్తామంటే సహించమని చెప్పారు. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్ మాట్లాడుతూ.. జీవో జారీ చేయకుండా బిల్లు ఆమోదించి ,చలో ఢిల్లీ అంటే ఊరుకోమని హెచ్చరించారు. ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని అన్నారు. బీసీలకు అన్ని రంగాలలో వాటాలు పెంచాల్సిందేనని డిమాండ్ చేశారు. యువజన విభాగం అధ్యక్షులు జిల్లేపల్లి అంజి మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్టల్స్ కు అద్దె బిల్లులు చెల్లించాలని కోరారు. విద్యకు బడ్జెట్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ మాట్లాడుతూ.. బీసీలు రాహుల్ గాంధీని నమ్మి కాంగ్రెస్ కు అధికారాన్ని ఇచ్చారని చెప్పారు. ఆర్ కృష్ణయ్య కోరిక మేరకు డెడికేషన్ కమిషన్ ద్వారా జనాభా లెక్కలు సేకరించిన ప్రభుత్వం, రిజర్వేషన్ల అమలకు జీవోను జారీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ నేతలు జెల్ల నరేందర్ , సూర్యనారాయణ , అనంతయ్య , రఘుపతి , భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ రెండు కొత్త క్యాంపస్‌ల ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ విద్యాసంస్థ ర్యాన్ ఇంటర్నేషనల్ గ్రూప్ తన సేవలను విస్తరిస్తూ, హైదరాబాద్‌లో కొంపల్లి మరియు గండి మైసమ్మ ప్రాంతాల్లో రెండు కొత్త అత్యాధునిక క్యాంపస్‌లను ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవంలో ర్యాన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మేడమ్ గ్రేస్ పింటో పాల్గొన్నారు.ఈ స్కూల్‌లలో 2,200 మంది విద్యార్థులకు విద్యను అందించేందుకు అవసరమైన వసతులు, 12:1 (జూనియర్), 15:1 (గ్రేడ్ విద్యార్థులు) ఉపాధ్యాయ నిష్పత్తితో వ్యక్తిగత శ్రద్ధని నిర్ధారించాయి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ల్యాబ్‌లు, మీడియా స్టూడియో, ఆర్ట్, మ్యూజిక్ రూమ్‌లు, ఆధునిక గ్రంథాలయాలు, మల్టీమీడియా-ఎనేబుల్డ్ క్లాస్‌రూమ్‌లు, ప్రత్యేకమైన సైన్స్ లాబొరేటరీలు వంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.ర్యాన్ స్కూల్ విద్యను జ్ఞానం, వైఖరి, నైపుణ్యాలు, సామాజిక %ఢ% నైతిక విలువలు విధానం ఆధారంగా అందిస్తుంది. ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రామ్, మాథ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ అకాడమీ, ర్యాన్ బియాండ్ బ్రేకింగ్ న్యూస్ వంటి ప్రత్యేక కోర్సులు అందుబాటులో ఉన్నాయి.విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, క్యాంపస్‌లలో సి సి టివి నిఘా, భద్రతా కమిటీలు, అగ్నిమాపక పరికరాలు, అంకితమైన



నర్సు, కౌన్సెలర్, స్పెషల్ ఎడ్యుకేటర్‌లు ఉంటారు. స్కూల్ బస్సుల్లో మహిళా అటెండెంట్, జిపిఎస్, సి సి టివి ఫస్ట్ ఎయిడ్ కిట్, స్పీడ్ గవర్నర్‌లు అమర్చబడ్డాయి.ఏప్రిల్ 2025 నుండి కొత్త స్కూల్‌లలో తరగతులు ప్రారంభంకానున్నాయి. మాంటిస్సోరి 1 నుండి గ్రేడ్ 12 వరకు ప్రవేశాలు అందుబాటులో ఉంటాయి. ర్యాన్ గ్రూప్ యొక్క 48 ఏళ్ల విద్యా వారసత్వాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్తులో మరింత విస్తరణ చేపట్టనున్నట్లు సంస్థ వెల్లడించింది.

## పేదల వైద్య సేవలకు సహకారం

–ఎమ్మెల్యే పద్మారావు గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అంది స్తున్నామని సికిం ద్రాబాద్ శాసన సభ్యు లు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మా రావు గౌడ్ అన్నారు. పార్సీగుట్ట కు కమ్మగాని అనసూయకు మోకాలి శస్త్ర చికిత్స చెందిన రూ.75 వేల విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధుల మంజూరు పత్రాన్ని (ఎల్.ఓ.సి) లను పద్మారావు గౌడ్ శనివారం సీతాఫలమండి లోని తమ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మీర్ ఆలం ట్యాంక్ భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాజేంద్రనగర్, మీర్ ఆలం ట్యాంక్ ఎఫ్.టి.ఎల్ మరియు పక్కనే ఉన్న వక్ఫ్ భూములను హైకోర్టు తీర్పు మేరకు హైడ్రాధికారులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు న్యాయవాది ఖవి అబ్బాసి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన ఇతర న్యాయవాదులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అమేర్ అలీ ఖాన్ తండ్రి జాహెద్ అలీ ఖాన్ ఎఫ్ టి ఎల్ మరియు వక్ఫ్ భూములను గతంలో ఆక్రమించాడని అన్నారు. ఆక్రమించిన దాదాపు ఆరు ఎకరాల భూమి విలువ రూ 300 కోట్లు ఉంటుందని చెప్పారు. ప్రస్తుత హైకోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం మరియు వక్ఫ్ బోర్డ్ ఆయా భూములను స్వాధీనం చేసుకావాలని విజ్ఞప్తి చేశారు.

## పిట్టల బస్తీలో కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభించాలి : కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పరగూడలోని పిట్టల బస్తీలో అర్ధాంతరంగా ఆగిన కమ్యూని టీ హాల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభిం చాలని కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కోరా రు. బుధవారం ఆయన, కాలనీ వాసులతో వెళ్లి, మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ రాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, సత్య నారాయణ, సంపత్ రావు, కిషోర్ కాలనీ వాసులు నరేష్, జ్ఞానేశ్వర్, రవీందర్, రవి రాజ్, రాజేందర్, సతీష్ , సుమన్, ప్రేమ్, యుగేష్, రాజేష్, చిన్నా, లఖన్, విక్రమ్, రాజా, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత చిత్రపటానికి క్షీరాభిషేకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా చిత్రపటానికి జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం లో క్షీరాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో పేద వైశ్యులను భాగస్వామ్యం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చేర్చించి ఈడబ్ల్యూఎస్ ద్వారా పథకంలో దరఖాస్తు చేసేందుకు కృషిచేసిన సుజాత చిత్రపటానికి బుధవారం నాగరాజు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా అధ్యక్షతన వైశ్య సోదరులు క్షీరాభిషేకం నిర్వహించి ఆర్యవైశ్యుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు . కార్యక్రమంలో ,ప్రధాన కార్యదర్శి తెరల శ్రీనివాస్, కాపర్తి నాగరాజు, దొంతుల అన్నయ్య, ఎర్రం ప్రవీణ్, టెంపుల్ చైర్మన్ రేగూరి ప్రవీణ్, అంగడి సత్యనారాయణ, సతీష్, శ్రీనివాస్, స్వామి, శ్రీధర్, కనుకయ్య, లింగ వేణుగోపాల్, గోలి రాజయ్య, శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీదే విజయం: మేకల సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్ రాచమల్ల కృష్ణమూర్తి ఫంక్షన్ హాల్‌లో బీజేపీ డివిజన్ మీటింగ్ అధ్యక్షులు ఈ.ఎల్. నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి మాట్లాడుతూ రానున్న రోజులలో ఏ ఎన్నికలైనా బీజేపీ విజయం సాధిస్తుందని బీజేపీ తెలంగాణలో అధికారంలో రావడం ఖాయమని మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు, ఒకే దేశం ఒకే ఎన్నికలు అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని కాలనీ సంఘాలతోని, కుల సంఘాలతో బస్తీ సంఘాలతో మేధావులతో అడ్వకేట్స్‌తో, టీచర్లతో, ఇంజనీర్లతో, బిల్డర్స్‌తో, సైంటిస్టులతో అన్ని వర్గాల ప్రజలతో చర్చ సమావేశాలు ఏర్పాటు చేయాలని సారంగపాణి తెలిపారు. వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను విలువలతో కూడిన రాజకీయాలను దేశం కోసం ధర్మం కోసం అటల్ బిహారీ వాజ్‌పేయి. అంకిత భావంతో భారతదేశాన్ని అగ్రగామిగా ముందుకు తీసుకెళ్లారని భారతరత్న బిరుదును పొందారని అన్ని రాజకీయ పార్టీలతో సత్సంబంధాలు కలిగి అజాతశత్రువుగా ఉన్నారని మేకల సారంగపాణి తెలిపారు. ఈ సంవత్సరం పొడుగునా అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరపాలని దానికి కార్యకర్తలందరూ తోడ్పాటు అందించాలని సారంగపాణి కోరారు. ఈ కార్యక్రమంలో కందటి నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, రవి ప్రసాద్ గౌడ్, అంబాల రాజేశ్వర రావు, ఆకారం రమేష్, భాస్కర్‌గిరి, సతీష్ ముదిరాజ్, అజయ్ నాయుడు, ప్రభు గుప్తా, ముఠా గణేష్, సురేష్ ముదిరాజ్, దిలీప్ నాయక్, ఈ.ఎల్. ప్రతాప్ కుమార్, బాబు, పంపరి ఉపేందర్, మామిడి నాగేష్, అడ్వకేటు సురేందర్, వెంకటేష్, పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో బిసిలు రాజ్యాధికారం సాధించాలి

## బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం, విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ సాంబశివుడుల పోరాట స్ఫూర్తితో బిసిలు రాజ్యాధికారం సాధించే దిశగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాఈ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ ఆకాంక్షించారు. కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం, కామ్రేడ్ సాంబశివుడుల 14వ వర్ధంతులను పురస్కరించుకొని బుధవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం సెంట్రల్‌లో ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముద్దగౌని లక్ష్మీప్రసన్న పాల్గొని ధర్మబిక్షం, సాంబశివుడుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పీడత జన సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన కామ్రేడ్ ధర్మబిక్షం చేసిన త్యాగం నేటి తరం అందింపుచ్చుకోవాలన్నారు. జనం కోసం రణం చేసిన యోదుడు ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుడు సాంబశివుడు అని, సమ సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన పోరాటం చాలా గొప్పదన్నారు,. ప్రజల కోసం పని చేస్తున్న నాయకుడు హత్యకు గురి కావడం బిసి వర్గాలకు తీరని లోటని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చామకూర రాజు, కెవి గౌడ్, బోయపల్లి శ్రీరాములు, బొంగు వెంకటేష్, మేడిగ శ్రీధర్‌రెడ్డి, విశ్వనాదుల పుష్పగిరి, సల్వాచారి, శ్యాంసుదర్‌గౌడ్, మారోజు రామన్నచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

## కార్పొరేటర్ కొలుకుల జగన్



కొంపల్లి మేజర్ న్యూస్ : స్థానిక ప్రజలు తన దృాఎష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూవుతానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తానని కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ సోమయ్య నగర్ ప్రజలు మంచినీటి, డ్రైనేజీ, ఎలక్ట్రికల్ పోల్ సమస్యలను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. సంబంధిత అధికారులు సోమయ్య నగర్ ప్రజల సమస్యలను తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రిజ్వాన్ డివిజన్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్, సోమయ్య నగర్ ప్రజలు నరేష్, సురేష్, రవి, తిరుమలేష్, సంగమ్మ, రమణమ్మ, నాగమణి, రాణి, యాదమ్మ, పాతమ్మ, కీర్తన, లింగమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృాఎషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజులలో నియోజకవర్గం గణనీయంగా అభివృాఎద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుందాం - వర్షపు నీటిని ఒడిసి పడుదాం

- నీటి వృధాను అరికడదాం - పొదుపును పాటిద్దాం
- నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- సీడ్ స్వచ్ఛంద సంస్థ వారిచే ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి వారి సౌజన్యంతో ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిఫెన్స్ కాలనీలోని పుడమి పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జలమండలి డివిజన్ లెవన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ నీటి వృధా అరికట్టడంలో విధ్యార్థులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. నీటిని పొదుపుగా వాడే విషయంలో తల్లిదండ్రులు, ఇతర నివాస గృహాల వారికి తెలియజేసి ప్రతి ఇంట ఇంకుడు గుంత ఉండేటట్లు తెలియజెప్పాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాలప్రతినిధి పద్మ మాట్లాడుతూ భోజన సమయంలో పిల్లలు నీటి వృధా చేయకుండా చూడాలన్నారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ సి.ఈ.ఓ నాగబ్రహ్మచారి మాట్లాడుతూ గ్రీన్ హౌజ్ గసెస్ వల్ల మంచు పర్వతాలు కరిగి మానవాళికి నష్టం వాటిల్లడముతో పాటు నీటి కరవు సంభవిస్తుందని కాబట్టి వర్షం నీటిని భూ గర్భ జలాలుగా మార్చడానికి, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాలంటే నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని కోరారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రజలలో చైతన్యం తేవడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నీటి పొదుపు, సంరక్షణపై ఉన్నతంగా మాట్లాడిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం అందరితో జల ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ సి.ఈ.ఓ ఎస్. నాగబ్రహ్మచారి, మేనేజర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీనగర్ అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్

## ఘనంగా సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారం





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ చంద్రగార్డెన్‌లో గాయత్రీనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని నూతనంగా ఏర్పడిన గాయత్రీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నందు కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి.వెంకటరమణ చారి, జాయింట్ జెక్రటరీ జి.విష్ణు వర్ధన్‌రెడ్డి, కోశాధికారి శ్రీలత, చైర్మన్ లక్ష్మణ్‌గుప్తా, వైస్ చైర్మన్ కాశీనాథ్ చారి మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ గుప్తా, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజశేఖరరెడ్డి, కోశాధికారి రఘురాం ప్రసాద్, మరియు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, అధిక సంఖ్యలో గాయత్రీనగర్ ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానం- ప్రాణదానం

## ఇది ప్రతి ఒక్కరి బాధ్యత డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : గుండె సంబంధిత వ్యాధితో సంధ్య అనే మహిళ నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. అత్యవసరంగా రక్తం ఎక్కించాల్సి ఉంది. ఓ పాజిటివ్ గ్రూప్ రక్తం దొరకలేదు. పరిస్థితి విషమించింది. పేషంట్ భర్త, బంధువులు సామాజిక మాధ్యమాల ద్వారా అత్యవసరంగా రక్తం అవసరమని, ప్రాణాపాయ స్థితిలో పేషంట్ ఉన్నారని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి రక్తం ఇవ్వండి అని తెలుసుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవి శేఖర్‌రెడ్డి క్షణం ఆలస్యం చేయ్యకుండా హుటాహుటీన నిమ్స్ ఆసుపత్రికి చేరుకొని రక్తదానం చేసారు. దీనివల్ల ఆ మహిళకు ప్రాణాపాయ స్థితి తప్పిందని, అత్యవసర పరిస్థితిలో స్వచ్ఛందముగా ముందుకు వచ్చి రక్తదానం చెయ్యడం స్ఫూర్తిదాయకమని నిమ్స్ డాక్టర్ రఫత్, డాక్టర్ రవి శేఖర్‌రెడ్డికి ప్రశంసా ప్రతం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని రక్తం దొరక్క చాలా మంది మరణిస్తున్నారని అత్యవసర ప్రాణాపాయ స్థితిలో వున్నప్పుడు రక్తదానం చేస్తే ఒకరి ప్రాణాన్ని కాపాడిన వారవుతారని.. ఇది ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని ఆయన తెలిపారు.

## కొలొరెక్టల్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు అపోలో క్యాన్సర్ సెంటర్స్ కొత్త స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించింది



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో కొలొరెక్టల్ క్యాన్సర్ కేసుల పెరుగుదల నేపథ్యంలో, అపోలో క్యాన్సర్ సెంటర్స్ కొత్త స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ముందస్తు స్క్రీనింగ్ ద్వారా రోగ నిర్ధారణను మెరుగుపరచడం, చికిత్స ఖర్చులను తగ్గించడం, మరింత మంది రోగులను ముందుగా గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశంలో అధిక శాతం కేసులు అధునాతన దశల్లోనే గుర్తించబడుతుండటంతో, రోగుల సర్వైవల్ రేట్లు తగ్గిపోతున్నాయి. దేశంలో ఐదేళ్ల సర్వైవల్ రేటు 40శాతం కంటే తక్కువగా ఉండటం ఆందోళనకరమని పరిశోధనల్లో తేలింది.ముందస్తు స్క్రీనింగ్ ప్రాముఖ్యత కొలొరెక్టల్ క్యాన్సర్‌కు ప్రధాన లక్షణాలుగా మల విరేచనాలు లేదా మలబద్ధకం, మలంలో రక్తస్రావం, అనూహ్యంగా బరువు తగ్గడం, కడుపులో అసౌకర్యం కనిపిస్తాయి. తక్కువ ఫైబర్ ఉన్న ఆహారం, నిశ్చల జీవనశైలి, ఊబకాయం, కుటుంబ చరిత్ర వంటి అంశాలు ప్రధాన ప్రమాద కారకాలు.

కార్యక్రమంలో ఫీకల్ ఇమ్యునోకెమికల్ టెస్ట్ అనే నాన్–ఇన్వాసివ్ పరీక్షను ఉపయోగిస్తారు. ఇది మలంలో రక్తపు ఆనవాళ్లు గుర్తించడానికి సహాయపడుతుంది. సగటు ప్రమాద స్థాయిలో ఉన్న 45 ఏళ్లు పైబడినవారు ఫిట్ పరీక్ష చేయించుకోవచ్చు, అధిక ప్రమాద స్థాయిలో ఉన్నవారికి కొలొనోస్కోపీ సిఫారసు చేయబడుతుంది.

అపోలో క్యాన్సర్ సెంటర్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అజేష్ రాజ్ సక్సేనా మాట్లాడుతూ, “ముందస్తుగా గుర్తింపు వల్ల కోలొరెక్టల్ క్యాన్సర్ చికిత్స సమర్థంగా చేయవచ్చు. సరైన ఆహారం, వ్యాయామం, స్క్రీనింగ్ పద్ధతులు ఎంతో అవసరం” అన్నారు. గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రఘు డికె ప్రకారం, “భారతదేశంలో సి ఆర్ సి ఎక్కువగా యువతను ప్రభావితం చేస్తోంది. దీన్ని అదుపులో పెట్టేందుకు ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరి” అన్నారు.

ఆరోగ్య పరిరక్షణలో అపోలో క్యాన్సర్ సెంటర్స్

అపోలో క్యాన్సర్ సెంటర్స్ 30 ఏళ్లుగా క్యాన్సర్ చికిత్సలో ప్రముఖంగా ఉన్నాయని, భారతదేశం అంతటా అనేక కేంద్రాలను నిర్వహిస్తోందని తెలంగాణ రీజియన్ సీఈఓ వి. తేజస్వి తెలిపారు.

## బంగారు గొలుసును సత్కరించిన నలుగురు నిందితులను అరెస్టు చేసిన అఫ్జల్‌గంజ్ పోలీసులు

### రెండున్నర తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్న అఫ్జల్‌గంజ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బస్సులోనుంచి దిగిన ప్రయాణికుడినుంచి చాకచక్యంగా బంగారు గొలుసును లాక్కొని పరారీ అయిన నలుగురు నిందితులను అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్ద రెండున్నర తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు,మరో ముగ్గురు నిందితులు తప్పించుకున్నారని,వారికోసం గాలిస్తున్నట్లు అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ నునావత్ రవి తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయ.....ఉప్పల్ మల్లాపూర్‌లోని సూర్యనగర్‌కు చెందిన బి. ప్రదీప్‌కుమార్ అనే వ్యక్తి మల్లాపూర్‌నుంచి ఆర్టీసి బస్సు ఎక్కి,ఎ.జి.బి.ఎస్.బస్ స్టేషన్‌లో దిగుతుండగా,ఆకస్మాత్తుగా ఒక దొంగల ముఠాగా ఏర్పడిన ఏడుగురుకల్సి బంగారు లాకెట్‌ను తస్కరించి పరారయ్యారని,జరిగిన విషయాన్ని బాధితుడు తమ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,నిందితులకోసం గాలిస్తుండగా,అఫ్జల్‌సాగర్‌కు చెందిన కాంబ్లే శ్రీను (32),మహ్మద్ మహబూబ్ (36),వేముల శ్రీను (45),కాంబ్లే వికాస్ (22)లను అరెస్టుచేసినట్లు,ఈ దొంగతనం కేసులో విజయ్,కరన్,సద్దాంలు పరారీలో ఉన్నట్లు,వారికోసం తమ పోలీసులు ప్రత్యేకంగా గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నునావత్ రవి తెలిపారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి,బంగారు గొలుసులను తస్కరించే ముఠాను పట్టుకున్నందుకు ప్రత్యేకంగా ఈస్ట్ జోన్ డి.సి.పి. డా.బి. బాలస్వామి, సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. కె. శంకర్,లు ప్రత్యేకంగా అఫ్జల్‌గంజ్ క్రైమ టీమ్‌ను అభినందించారు.

## వ్యాపారంలో పెట్టుబడి పేరిట నిండా మోసగించిన ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అమాయకులకు లేనిపోని ఆశలు చూయించి, తమ వ్యాపార సంస్థలో డబ్బులు పెట్టుబడిపెడితే, అధికంగా డబ్బులు వస్తాయంటూ నమ్మించి,మోసగించిన ఇద్దరు మోసగాళ్ళను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి,వారివద్దనుంచి నాలుగు ఫోన్లు,కంపెనీ రిజిస్ట్రేషన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. మోసగాళ్లు సోషల్ మీడియాలో ప్రకటనలు ఇచ్చి, అమాయకులను తమ వలలో వేసుకుని,ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని,ఇలాంటి వాటిపట్ల నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని డి.సి.పి. కోరారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....డిల్లీలోని ద్వారకా ప్రాంతానికి చెందిన అమర్‌నాథ్ సింగ్ (39) కంపెనీ సి.ఈ.ఓ.గా,ఢిల్లీలోని సౌత్ వెస్ట్ గ్రామానికి చెందిన రణ్‌వీర్ సింగ్ (46) మార్కెటింగ్ హెడ్‌గా కంపెనీలో పనిచేస్తున్నాడు. వీరింద్దరుకల్సి మహరాష్ట్రలో రెండు,రాజస్తాన్‌లో 5,హర్యానాలో,1,వెస్ట్ బెంగాల్‌లో 1,బిహార్‌లో 1,యు.పి.లో 1,పంజాబ్‌లో 2,ఢిల్లీలో 1,కర్ణాటకలో 1,ఎం.పి.లో 1,తెలంగాణ రాష్ట్రంలో ఒకటి చొప్పున మోసానికి పాల్పడి,అమాయకులను నిండా మోసగించి తప్పించుకుని తిరుగుతున్న ఈ ఘరానా మోసగాళ్లను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు, ఓ




బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకిదిగి,తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు ఘరానా మోసగాళ్ళను అరెస్టుచేసినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె. ప్రసాద్‌రావు,పి.సి.లు జి. క్రాంతికుమార్‌రెడ్డి,ఏ.సతీష్, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి,జె. వెంకటేష్,జి. రాకేష్‌లు పాల్గొన్నారు.


# డాక్టర్ వీరమనేనికి ఆక్స్‌ఫర్డ్ విజనరీ మెంటర్ అవార్డ్



బంజారాహిల్స్,,మేజర్‌న్యూస్ః ప్రఖ్యాత వాస్తు నిపుణులు డాక్టర్ వేణుగోపాల్ రావు వీరమనేనికి లండన్లోని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన 13వ వరల్డ్ లీడర్స్ సమ్మిట్లో ప్రతిష్ఠాత్మక విజనరీ మెంటర్ అవార్డ్ లభించింది. ఈ అవార్డును ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ లిబర్ల్యాండ్ అధ్యక్షుడు విట్ జెడ్లిచ్కా ప్రదానం చేశారు. వాస్తు, జ్యోతిష శాస్త్రాల్లో ఆయన చేసిన విశేష కృషికి గాను ఈ గౌరవం లభించింది. ప్రపంచవ్యాప్తంగా వాస్తు, జ్యోతిష శాస్త్ర ప్రాముఖ్యతను చాటడంలో, మానవాళికి శాంతి, సంపదలను అందించడంలో ఆయన విశేష సేవలు అందించారు.

# మయూఖ ముఖాముఖి..


### సాహితీవేత్తల పరిచయం..!




ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ఇంటర్వ్యూల సంకలనం–మయూఖ ముఖాముఖి. ధూళి పాళఅరుణ పరిచయ కర్తగా ఉన్నారు డాక్టర్.కొండపల్లి నీహారిని సంపాదకులు.349 పేజీల పుస్తకంలో 18మంది సాహితీవేత్తల పరిచయాన్ని పొందుపరిచారు.డాక్టర్ నందిని సిధారెడ్డి ,డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ డాక్టర్ పులిగడ్డ విజయ లక్ష్మి ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి పద్మశ్రీ కూరేళ్ళ విఠలా చార్య ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి ఆచార్య మసన చెన్నప్ప ఆచార్య అనుమాండ్ల భూమయ్య ముక్తవరం పార్థసారధి..తదితరుల సాహిత్యం జీవితాల పరిచియాలు సమగ్రంగా ఉన్నాయి.ఇది సాహితీవేత్తల అంతరంగా విష్కరణంగాతెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందారావు అభివర్ణించారు.మాయూఖ ఓ ఆన్లైన్ మాగ్జైన్.సంపాదకురాలు డాక్టర్. కొండపల్లి నీహారి నిహరిని,కరోనా కాలం లో ఈ పత్రిక రూపుద్దిద్దుకొని విజయవంతంగా కొనసాగుతుంది.సూర్య దినపత్రిక మరికొన్ని పత్రికలే సాహిత్య పేజీలు తగ్గించలేదు కానీ దాదాపుగా అన్ని పత్రికలు మాగ్జైన్లు సాహిత్యానికి స్పేస్ తగ్గించాయి.ఆన్లైన్ పత్రిక మయూఖలో ఈ ఇంటర్వ్యూలు వచ్చాయి.2 సంపుటాలుగా తీసుకువచ్చారు.ప్రముఖ సాహితీ వేత్తలను

మొదటి పుస్తకంలో పలువురు సాహితీవేత్తలు చేసిన ఇంటర్వ్యూలను ప్రచురించారు.ఈ రెండో పుస్తకం లో దూళిపాల అరుణ మాత్రమే చేసినవి ఉన్నాయి. ముందుతరాలకు ఈ రచనలు ముందుతరాలకు స్ఫూర్తినిస్తాయని కొండపల్లి పేర్కొన్నారు.తెలుగు భాషా సేవకు అంకితమైన మహనీయ మూర్తుల ఇంటికి వెళ్లి స్వయంగా రచయిత్రి అరుణ చేసిన ఇంటర్వ్యూలు ఇవి.తన జీవితానికి ఈ పుస్తకం ఓ అర్థాన్ని చిరునామాను ఇచ్చిందని అరుణ ఈ పుస్తకంలో పేర్కొనడం విశేషం!

## జైస్వాల్ వాడ బస్తీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే దానం నాగేందర్ కు జైస్వాల్ వాడ బస్తీ సమస్యలపై యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్ ఆధ్వర్యంలో బస్తీ వాసులు వినతి పత్రం అందజేశారు. బుధవారం బస్తి మైనారిటీ లీడర్ ఎండి సర్ఫరాజ్ ఉద్దీన్, ఇతర బస్తి నేతల తో కలిసి అనీష్ కుమార్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో కలిశారు. స్ట్రీట్ లైట్స్, లో వాటర్ ప్రెషర్, డ్రైనేజ్, మ్యాన్ హోల్ డామేజ్ ల సమస్యలు తీవ్రంగా ఉన్నట్లుగా తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.తమ సమస్యల పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు బస్తీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. హిమాయత్ నగర్ డివిజన్లో యూత్ కాంగ్రెస్ నేతలు చాలా యాక్టివ్ గా ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో భాగమవుతున్నందుకు అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోండి - జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సికింద్రాబాద్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; జోనల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సిబ్బందితో ఈరోజు తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కొనసాగుతున్న అనధికార నిర్మాణాలు మరియు ఆక్రమణలపై తక్షణమే అవసరమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశానికి సికింద్రాబాద్ సర్కిల్ మరియు బేగంపేటకు చెందిన శ్రీనివాస్, సిటీ ప్లానర్, ఎస్ బి జెడ్, విట్టల్, ఏసీబీ, స్మిృత, డీసీపీ, శ్రీనివాస్, ఏసీబీ సెక్షన్ అధికారులు మరియు మున్షీలు హాజరయ్యారు.

# రెనోవా ఎన్ఐజిఐఎల్ హాస్పిటల్స్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

## కార్యక్రమంలో పాల్గొన్న, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, రెనోవా హాస్పిటల్స్ సీఎండి డాక్టర్ శ్రీధర్ పెద్దిరెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : రంజాన్ మాసం పర్వదినం పురస్కరించుకొని రెనోవా గ్రూప్ అఫ్ హాస్పిటల్స్, రెనోవా ఎన్ఐజిఐఎల్ హాస్పిటల్స్ బంజారా హిల్స్ అధ్వర్యంలో బుధవారం దావత్ – ఇ –ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో..నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, రేనోవో హాస్పిటల్స్ సిఎండి డాక్టర్ శ్రీధర్ పెద్దిరెడ్డి, బంజార హిల్స్ కార్పొరేటర్ మన్నె కవిత గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇంచార్జ మన్నె గోవర్ధన్ రెడ్డి, అధ్యక్షులు టి. నారాయణ రెడ్డి,ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం.. ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి మాట్లాడుతూ, చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, రెనోవా గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో, డాక్టర్ శ్రీధర్ పెద్దిరెడ్డి, రంజాన్ మాసం పర్వదినం పురస్కరించు కొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినందించదగిన విషయమని తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు,దైవ ప్రార్ధనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృాఎత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకొని నియమ నిబంధనలు పాటించి కఠోర ఉపవాస దీక్షతో ప్రార్ధనలు చేస్తారని, ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావానికి ప్రతీక రంజాన్ అని తెలిపారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులను ,డైరెక్టర్, సీనియర్ లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డా. ఆర్ వి రాఘువేంద్ర రావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్, డా. రాకేష్ శర్మ, డైరెక్టర్ ,సీఈవో డా. రాధాకృాఎష్ణ రావు సాగి, సిఓఓ రెనోవా మిడ్ లెవల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, రవీంద్రనాథ్ గరగ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జహీర్, బిజినెస్ డెవలప్ మెంట్ సెంటర్ హెడ్,రామసుబ్బా రెడ్డి కొమ్మన, ముస్లిం సోదరులు,ఇతర వైద్యులు,నర్సింగ్, పారా మెడికల్,అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై కార్పొరేటర్ పాదయాత్ర

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికై కార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర నిర్వహించారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ సమస్యలపై పాదయాత్ర నిర్వహిస్తూ, స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అభివృాఎద్ధి పనుల్లో భాగంగా జరుగుతున్న సిసి రోడ్ పనులను పరిశీలించడం జరిగింది. అలాగే అంజయ్య నగర్ లో మిగిలిన రోడ్డులను త్వరలోనే వేయిస్తానని కార్పొరేటర్ స్థానిక ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సురేందర్, మురళి, బుచ్చిబాబు, గణేష్, సోమేశ్, వీరేశం, కృాఎష్ణ, మారుతి, భోగేశ్వర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే మొదటిసారిగా అనంతా రిహాబిలిటేషన్ సెంటర్ సేవలు ప్రారంభం

● డాక్టర్ చంద్రశేఖర్ ● అనంత రిహాబిలిటేషన్ సేవలు - నగరవాసులకు వరం లాంటిది- డాక్టర్ అనిరుద్ కుమార్ పురోహిత్



హైదరాబాద్, మేజర్ న్యూస్; అనంత రిహాబిలిటేషన్ సెంటర్ దేశంలోనే మొట్టమొద టిసారిగా మరో అడుగు ముందుకేసి అడ్వాన్స్ త్రీడీ గేయిట్ అనాలసిస్ అండ్ త్రీడీ పోచ్చర్ ఎనాలసిస్, స్పాస్టిసిటి, అనంత స్పెషాలిటీ క్లినిక్, పీడియాట్రిక్ ఆర్తో అండ్ న్యూరో రీహబిలిటేషన్ సేవలను నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. బేగంపేటలోని ప్రకాష్ నగర్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న అనంత రిహాబిలిటేషన్ సెంటర్లో ఈ సేవలను బుధవారం సీనియర్ కన్సల్టెంట్ న్యూరో, స్పైన్ సర్జన్ డాక్టర్ అనిరుద్ కుమార్ పురోహిత్, అనంత రీహబిలిటేషన్ సెంటర్ సీఈవో డాక్టర్ చంద్రశేఖర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ 75 బెడ్ రీహబిలిటేషన్ సెంటర్ గా సేవలందిస్తున్న మల్టీ స్పెషాలిటీ అనంత రిహబ్ లో పల్మనాలజీ, కార్డియాలజీ, న్యూరో, ఆర్థోపెడిక్, మస్కిలో స్కెలిటన్, క్యాన్సర్లతోపాటు గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేకంగా సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆపరేషన్ థియేటర్ ప్రొసీజర్ రూమ్, థెరపిస్టులు, స్పీచ్ అండ్ రెస్పిరేటరీ సిబ్బంది, ఫిజియోథెరపీ, సైకాలజీ,ఆక్యుపేషనల్ రీహబ్ థెరపీ సేవలను అందిస్తూ ఎంతోమంది జీవితాల్లో తిరిగి ఆనందం తీసుకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. సెంటర్లో 24 గంటల క్రిటికల్ కేర్, వెండిలేటర్, డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్గాన్ ట్రాన్స్ప్లాంట్ అయిన తర్వాత కోలుకునేందుకు ప్రత్యేక సేవలు అందుబాటులో ఉన్నాయని, బ్యాలెన్స్ డైట్ అందించేందుకు న్యూట్రిషన్ల సేవలు కూడా ప్రత్యేకంగా అందిస్తున్నట్లు డాక్టర్ చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరో, స్పైన్ సర్జన్ డాక్టర్ అనిరుద్ కుమార్ పురోహిత్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయాల పాలైన వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చి తిరిగి వారిని జీవితంలో నిలబడాలా చేసేందుకు అనంత రిహబ్ అందించే ఆధునిక వైద్య సేవలు ఎంతోమందికి ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ పెయిన్ మేనేజ్మెంట్ అండ్ అనస్తీసియాలజీ డాక్టర్ అనూష కారుమూరి అనంత రిహబ్లో అందిస్తున్న సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సచ్చిదానందరావు, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎం. వి. ఆనంద్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కిషోర్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ నాగచైతన్య, పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఆనంద్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, ఫుట్ అండ్ యాంకిల్ స్పెషలిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ సద్వానీ, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ అండ్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ శివరంజని సంతోష్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ ప్రాక్టికల్ ఓరియెంటెడ్ కోర్సులకు

# సెట్విన్ దరఖాస్తుల ఆహ్వానం

చార్మినార్, మేజర్ న్యూస్: వివిధ ప్రాక్టికల్ ఓరియెంటెడ్ కోర్సులకు గానూ సెట్విన్ శిక్షణా కేంద్రం ఆహ్వానిస్తోంది. తెలంగాణ ప్రభుత్వంలోని సెట్విన్, టిటిఐ, ఎగ్జిబిషన్ గ్రౌండ్, హైదరాబాద్ (యువజన సేవల విభాగం), హైదరాబాద్లోని సెట్విన్, ఎగ్జిబిషన్ గ్రౌండ్లో వివిధ ప్రాక్టికల్ ఓరియెంటెడ్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది, దరఖాస్తు ఫారమ్లను జారీ చేస్తోంది. ఈ కోర్సులకు బాలికలు, మహిళలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది, కోర్సులు పూర్తి చేసి సెట్విన్ చివరి పరీక్షలు నిర్వహించిన తర్వాత, సెట్విన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్ జారీ చేస్తారు. ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, బ్యూటీషియన్, అకౌంటింగ్ ప్యాకేజీ, ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకన్ ఇంగ్లీష్ వంటి కోర్సులను మూడు నెలల కాలానికి, ప్రీ ప్రైమరీ టీచర్ శిక్షణ వారానికి రెండు రోజుల చొప్పున ఆరు నెలల పాటు నిర్వహించనున్నారు. ఆసక్తిగల వారు శిక్షణ సమన్వయకర్త ఎం.ఎస్.రావ్ సెల్ నెం. 8096375989 సంప్రదించగలరు.

## సీతాఫల్ మండి డివిజన్‌లో

# అనుమతులు లేని నిర్మాణాలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ లో నిర్మాణదారులు ప్రభుత్వ అనుమతులను పక్కనపెట్టి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. మేడిబావి ఇందిరానగర్ లో స్టిల్ట్ + రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అదనంగా పరిమితులు లేని ఫ్లోర్ ను నిర్మిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. మరొకటి చిలకలగూడా గాంధీ స్టాచు వెనకాల పాత భవనంపై అనుమతులు లేని నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పటేల్ చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని చెరువుల అభివృాఎద్ధి కొరకై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో సిఎస్ఆర్ నిధులతో ది లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు,సుందరికరణలో భాగంగా స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా చేపడుతున్న సుందరీకరణ, పునరుద్ధరణ పనులను,మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువు సుందరికరణ లో భాగంగా చెరువుల కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ యూజీడీ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్, చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం, చెరువు యొక్క అలుగు నిర్మాణము వంటి పలు అభివృాఎద్ధి పనులు చేపట్టి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆనంద్ మల్లిగవాడ్, సభ్యులు రామ్,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలకు

# ఐఐఎఫ్ఎల్ హెూమ్ లోన్‌లు

- ఐఐఎఫ్ఎల్ 18 రాష్ట్రాల్లో 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో 387 శాఖలు ఉన్నాయి
- మార్ట్ గేజ్ లోన్‌లు సైతం ఇస్తాం
- గ్రామీణ ప్రాంతాల్లో లోన్లు ఇచ్చేందుకు ప్రత్యేక దృష్టి
- ఇల్లు నిర్మాణానికి సహకరిస్తాం ఇల్లు లేని వారికి నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తాం
- ఐఐఎఫ్ఎల్ హెూమ్ లోన్ ప్రధాన ప్రతినిధి శ్రీనివాస రేకపల్లి



హైదరాబాద్, మేజర్ న్యూస్: మధ్యతరగతి ప్రజలకు సొంత ఇళ్లు నిర్మాణానికి ఐఐఎఫ్ హోమ్ లోన్, మార్ట్ గేజ్ లోన్ సైతం ఇస్తామని ఐఐఎఫ్ఎల్ జోనల్ సేల్స్ హెడ్ శ్రీనివాస రేకపల్లి తెలిపారు. హైదరాబాదులో మీడియాతో మాట్లాడుతూ తమ సంస్థ 18 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 387 బ్రాంచీలను కలిగి ఉందని, డిజిటల్-ఫస్ట్ వ్యూహంతో, మొత్తం గృహ రుణ ప్రక్రియను సాంకేతికత ద్వారా మరింత సమర్థంగా నిర్వహిస్తోందన్నారు.హౌసింగ్ ఫైనాన్స్ రంగంలో అంతర్గత అవగాహన కలిగి, ముఖ్య మార్కెట్లలో వ్యాపారాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ ప్రధానంగా ఆర్థికంగా బలహీన వర్గాలు, (ఈడబ్ల్యూఎస్) తక్కువ ఆదాయ గల ప్రజలు (ఎల్ఐజి) మొదటి సారి ఇల్లు కొనుగోలు చేసేందుకు రుణాలను అందిస్తుందని తెలిపారు. ఈ సంస్థ టియర్-1 నగరాల శివార్లలో, టియర్-2, టియర్-3, టియర్-4 నగరాల్లో నివసించే వారికి రుణాలు ఇస్తుంది. సాధారణంగా, రుణ గ్రహీతల పూచీకత్తుగా స్వయంగా నివసించే గృహ ఆస్తులు ఉంటాయన్నారు. ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థగా పనిచేస్తుందని తెలిపారు. ఇది పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ కాదు. 2024 సెప్టెంబర్ 30 నాటికి, సంస్థ యొక్క ఆస్తులలో 53.18% సాలరీడ్ (ఉద్యోగస్తులు) 46.82% స్వయం ఉపాధి వ్యక్తులు ఉన్నారు. ఇప్పటి వరకు 4,27,048 కస్టమర్లకు సేవలు అందించిందన్నారు. హౌసింగ్ లోన్స్ లో భాగంగా రెడీ-బిల్ట్ ఇళ్ళు, కట్టుబోతున్న ప్రాజెక్టులు, స్వీయ-నిర్మాణ గృహాలు, గృహాభివృద్ధి మరియు నివాస నిర్మాణం కోసం భూమి కొనుగోలుకు రుణాలు ఇచ్చేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా భద్రతా వ్యాపార రుణాలలో భాగంగా వాణిజ ప్రాపర్టీ కొనుగోలు, వ్యాపార విస్తరణ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు రుణాలు అందిస్తామన్నారు. అఫోర్డబుల్ హౌసింగ్ ప్రాజెక్ట్ లోన్స్ లో భాగంగా ప్రముఖ డెవలపర్ల ద్వారా నిర్మితమైన అఫోర్డబుల్ హౌసింగ్ ప్రాజెక్ట్ ఖర్చులను మద్దతు చేయడం జరుగుతుందన్నారు. ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ ప్రధానంగా తక్కువ ఆదాయ వర్గాల వారికి గృహ రుణాలను అందించే సంస్థ. సంస్థ వ్యాపారం విస్తృతంగా పెరుగుతుండగా, డిజిటల్-ఫస్ట్ వ్యూహాన్ని అమలు చేస్తూ, టెక్నాలజీ ద్వారా వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి కృషి చేస్తోంది. అలాగే పీఎంఏవై ద్వారా అఫోర్డబుల్ హౌసింగ్ రంగానికి మద్దతుగా నిలుస్తోందని జోనల్ సేల్స్ హెడ్ శ్రీనివాస రేఖపల్లి తెలిపారు. అదేవిధంగా 2024 మార్చి 31 నాటికి, ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ రు.35,498.55 కోట్లు గా ఉందని తెలిపారు.

## టి.ఎన్.జి.ఓ.సెంట్రల్ యూనియన్ నేతలను సత్కరించిన స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ కమిటీ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓస్.సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేలను బుధవారం నాంపల్లిలోని కేంద్ర సంఘం కార్యాలయంకు పాఠశాల విద్యా శాఖ సెంట్రల్ ఫోరం కేంద్ర సంఘం అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ప్రధాన కార్యదర్శి ఫకృద్దీన్,అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం. దేవేంద్రకుమార్,కె. నవన్‌బాబుల ఆధ్వర్యంలో టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘంకు అనుబంధంగా పాఠశాల విద్యా శాఖ సెంట్రల్ ఫోరంకు ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి విద్యా శాఖ సెంట్రల్ ఫోరం సభ్యులు పాల్గొని ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కేంద్ర సంఘం నేతలు మాట్లాడుతూ పాఠశాల విద్యా శాఖ ఉద్యోగులకు అన్ని వే ళలా సంఘం అండగా నిలుస్తుందని, ఉద్యోగుల సమస్యలను ఏప్పకటికప్పుడు పరిష్కరిస్తూ అండదండగా నిలుస్తుందన్నారు. విద్యాశాఖ సిబ్బందికి ఇబ్బందులను పరిష్కారం అయ్యేంతవరకు మీ వెంటే ఉంటామని, మధ్యాహ్న భోజనం పథకం మిడ్ డే మీల్ పోస్టులు,మోడల్ స్కూల్స్,ఆర్.ఎం.ఎస్.ఏ. పోస్టులు మంజూరు అయ్యేవిధంగా ప్రయత్నిస్తామన్నారు. ఏప్రిల్,14వ తేదిన అంబేద్కర్ జయంతి రోజున తలసేమియా బాధితులకోసం రక్తదాన శిబిరంను ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ శిబిరంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఫకృద్దీన్, దేవేంద్రకుమార్,కె.పవన్‌బాబు,ఎం.భాస్కర్, ఆర్. ఆశోక్,దిలీప్,ప్రశాంత్, గౌసుద్దీన్,శ్రీనివాసరావు,ఉస్మాన్,దుర్గా ప్రసాద్,ముజాహిద్ అలీ,రమేష్, సుదర్శన్,శ్రీనివాసబాబు,శివ,అరుణజ్యోతి,అఖిల్ ఉద్దీన్,బబ్లూ,పరమేష్, దామోదర్,బిపిన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శోభయాత్ర రూట్‌ను పర్యవేక్షించిన ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బి. బాలస్వామి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని ఏప్రిల్,6వ తేదిన నిర్వహించే శ్రీరామ నవమి శోభయాత్ర నిర్వహించే ప్రాంతాల్లో ఈస్ట్ జోన్ డి.సి.పి. డా.బి. బాలస్వామి ప్రత్యేకంగా సుల్తాన్‌బజార్,అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధినుంచి శోభయాత్ర బయలుదేరే ప్రాంతాలను అదనపు డి.సి.పి. జె. నర్సయ్య, ఏ.సి.పి. కె. శంకర్, ఇన్‌స్పెక్టర్లు నునావత్ రవి,శ్రీనివాసాచారిల తోపాటు జి.హెచ్.ఎం.సి.,విద్యుత్,జల మండలి, రెవెన్యూ, హార్టికల్చర్ శాఖల అధికారులతోకల్సి రూట్ మార్చ్ నిర్వహించారు. ప్రతి ఏటా సీతారాంబాగ్‌లోని దేవాలయంనుంచి,ధూల్‌పేట్‌లోని అవంతిబాయి నగర్‌నుంచికూడ పోటాపోటీగా శ్రీరామ నవమి శోభయాత్రను నిర్వహిస్తున్న విషయం స్థానికులకు తెలిసింది. ఈ శోభయాత్ర బేగంబజార్ ఛత్రీ,స్వస్తిక్ మిర్చి,బర్తన్‌బజార్, సిద్ధిఅంబర్‌బజార్ మజీద్,శంకర్‌శేర్ హోటల్ చౌరస్తా,గౌలిగూడ, పుత్లీబౌలి,ఆంధ్రబ్యాంక్,కోఠినుంచి హనుమాన్ వ్యాయామశాలకు చేరుకుంటుందని, శోభయాత్రలో పాల్గొనే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా



వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం తో శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా పూర్తి భద్రత చర్యలను చేపడుతున్నట్లు డి.సి.పి. డా. బి. బాలస్వామి తెలిపారు. యాత్ర నిర్వాహకులు,స్థానిక సంఘాలు,యువకులుకూడ విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఆయన చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారు లందరు సమన్వయంతో వ్యవహారించి, అన్ని ఏర్పాట్లు చేపట్టి,శోభయాత్రను ప్రశాంత వాతావర ణంలో ముగిసేందుకు తగిన విధంగా సహకరించాలని డి.సి.పి. డా.బి.బాలస్వామి కోరారు. ఈ రూట్ మార్చ్ కార్యక్రమంలో పలువురు ఎస్.ఐ.లు,పోలీసులు,వివిధ శాఖల కిందిస్థాయి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సెపక్ తక్ర వరల్డ్ కప్-2025లో ఇండియా విజయం సాధించడంపట్ల తమకు ఆనందంగా ఉంది-పి. సురేష్-ప్రేమ్‌రాజ్




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః సెపక్ తక్ర వరల్డ్ కప్-2025లో ఇండియా విజయం సాధించడంపట్ల తమ 27 ఏళ్ళ కల సాకారం అయిందని సెపక్ తక్రా ఫెడరేషన్ ఆల్ ఇండియా సెక్షకెటరి పి. సురేష్,వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్‌రాజ్‌లు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 2017లో గచ్చిబౌలి స్టేడియంలో సెపక్ తక్రా వరల్డ్ కప్ నిర్వహించామని,గత కొన్ని ఏళ్లుగా హైదరాబాద్‌లో సెపక్ తక్రా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. 1983 ఇండియా క్రికెట్ వరల్డ్ కప్ గెలిచిన తర్వాత దేశంలో క్రికెట్‌కు క్రేజి పెరిగిందని,దేశం అంతటా సెపక్ తక్రా క్రీడలకు ఆదరణ లభిస్తుందన్నారు.

## బద్రీనాథ్‌లో నిర్వహించే అన్నదాన కార్యక్రమంపై ఒప్పందం చేసుకున్న శ్రీద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్యవైశ్య నిత్యాన్న ట్రస్ట్ ప్రతినిధులు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃఉత్తర్‌ఖండ్ దేవలోకంలోని చారిత్రాత్మకమైన శ్రీబద్రీనాథ్ దేవాలయం ప్రాంగణంలో శ్రీసరస్వతి నది పుష్కారాలను పురస్కరించుకుని,మే,15వ తేదినుంచి 26వ తేదివరకు జరిగే పుష్కారాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్యవైశ్య నిత్యాఅన్న ట్రస్ట్ అధ్యక్షులు యాద ఆశోక్ గుప్తా,ప్రధాన కార్యదర్శి పి. మల్లికార్జున్‌రావు,కోశాధికారి జె.శ్రీనివాస్‌రావులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉస్మాన్‌గంజ్‌లోని సంస్థ కార్యాలయంలో అన్నదానంను సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమంపై శ్రీద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్యవైశ్య నిత్యాన్న ట్రస్ట్, భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితిలు ఒప్పందం చేసుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి 12 సంవత్సరాలకొకసారి వచ్చే శ్రీసరస్వతి నది పుష్కరాలకు ,దేశ,విదేశాలనుంచి వచ్చే భక్తులకు,ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు,ఈ కార్యక్రమంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని,ఈ బృహత్తర కార్యక్రమంలో పెద్ద ఏత్తున భక్తులు సరస్వతి నది పుష్కరాలకు కుటుంబ సమేతంగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రాకేష్,కోశాధికారి అనిల్ నాయర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ...




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రంజాన్ పండుగను పురస్కరించుకొని హిమాయత్ నగర్ డివిజన్లో మైనారిటీ సోదరులు ఇఫ్తార్ విందును నిర్వహించారు. బుధవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఖిల్ అహ్మద్, కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ లీడర్ జక్కీ హుస్సేన్, నవాబ్ ముజయద్ అలంఖాన్ ఆధ్వర్యంలో ఈ విందును ఏర్పాటు చేశారు. టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి , హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, కార్పొరేటర్ విజయ రెడ్డి, సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, నిరంజన్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శోభయాత్ర ఏర్పాట్ల గురించి సమీక్షా సమావేశం నిర్వహించిన సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఏప్రిల్,6వ తేదిన శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని గోషామహల్ నియోజకవర్గంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభయాత్రను ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు వివిధ శాఖల అధికారులందరు సమన్వంతో వ్యవహారించి,తమకు సహకరించాలని సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ కోరారు. బుధవారం గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. కార్యాలయంలో ప్రత్యేకంగా డివిజన ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ట్రాఫిక్ ఏ.సి.పి.,విద్యుత్,జలమండలి, ఆర్టీఏ,డి.ఎం.అండ్ హెచ్.ఓశాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శోభయాత్ర నిర్వాహకులు డా. భగవంత్‌రావు,గోవింద్ రాఠి,ఆనంద్‌సింగ్,ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తులోనున్న స్కూల్లో రాత్రిపూట గంజాయికి అడ్డాగా మారింది

- లెనిన్ నగర్ ప్రైమరీ స్కూల్ నుండి ఉన్నత పాఠశాల మరమ్మతుల్లో అసంపూర్తి..
- పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారుల నిఘా ఉండాలని స్థానికులు కోరారు.

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 26): మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ మాజీ కార్పొరేటర్లు పలువురు స్థానికులతో కలిసి స్కూల్ ను సందర్శించి మరమ్మత్తులో ఉన్న ప్రైమరీ స్కూల్ అసంపూర్తిగా ఆగిపోయి ఉండడంతో రాత్రిపూట గంజాయికి అండగా మారిందని అన్నారు.మహేశ్వర నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ అప్పరి ప్రైమరీ స్కూల్ ఉండేది, గత రెండు సంవత్సరాల క్రితం తొలగించడంతో గత ప్రభుత్వంలోనున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్ర రెడ్డి మేఘ కన్స్ట్రక్షన్ కంపెనీలకు నూతన బిల్డింగ్ కొరకు మూడు కోట్లుతో ఆరంభమైన నేటికీ అసంపూర్తిగా ఉండడంతో ఇట్టి ప్రైమరీ నుండి ఉన్నత పాఠశాల చేద్దామని పాత స్కూల్ నీ తొలగించడం జరిగిందన్నారు. ఆనాటికి అప్పరీ ప్రైమర్ స్కూల్లో 400 వందల మంది విద్యార్థులు చదువుకునేవారు. కానీ ఆ పిల్లలు అక్కడ ఇక్కడ వెళ్లిపోవడం ప్రభుత్వ పాఠశాలలో కొంతమంది వేరే వేరే ప్రవేట్ పాఠశాలలోకి వెళ్లారు. గంజాయిలకి బానిసైన కొంతమంది రాత్రిపూట పాఠశాల కన్స్ట్రక్షన్లో ఉండడంతో రాత్రిపూట గంజాయిలు తాగుతూ, తాగుబోతులకు అడ్డగా మారుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనీ చుట్టుపక్కల స్థానికులు వెల్లడించారనీ తెలిపారు. లెనిన్ నగర్ ప్రాంతం జీవన ఉపాధి కోసం దూరంలో పనిచేసి రాత్రిపూట తొమ్మిది పది గంటలకు మహిళలు బస్టాప్ లో దిగితే ఇట్టి స్కూల్లో తాగుబోతులు గంజాయి గాళ్లతో మహిళలకి రక్షణ లేకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇంకో దురదృష్టం ఏమిటంటే లెనిన్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న పేద కుటుంబంలో ఆడపిల్లలు ఉన్న వాళ్లు రెండు మూడు కిలోమీటర్లు జిల్లెల్ గూడ, బడంగ్పేట్ నడుచుకుంటూ వెళ్లి చదువుకుంటున్నారు. నడుచుకుంటూ వెళ్లే క్రమంలో గంజాయి మత్తులో



ఉన్న దూడంగులు అట్టి ఆడపిల్లలను మోసం చేస్తూ వారిని ట్రాప్ లో పడేసి చిన్నత్తనంలోనే చిదివీవేస్తున్నారు. ఇంతటి ఘోరం జరుగుతున్న కూడ ప్రభుత్వం ఇట్టి స్కూల్ ని పట్టించుకోకపోవడం సమంజసం కాదని అన్నారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులు నిఘా ఉండేటట్లు చూడాలని కోరారు. ఈ సంవత్సరం లో కూడ ఇట్టి స్కూల్ ని నిర్మించి అందుబాటులోకి తెస్తారా లేదో తెలియదన్నారు. కానీ అసెంబ్లీ సమావేశంలో మాత్రం ప్రభుత్వ బడులను ఎన్నో నిర్మించామని ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇలా ప్రజలదనాన్ని దుర్వినిగం చేసే బదులు ఇలాంటి స్కూల్లను గుర్తించి అసంపూర్తిగా ఉన్న స్కూలు ను పూర్తి చేస్తే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ స్థానిక తాజా మాజీ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీల రవి నాయక్, చెవ్వ శ్రావణ్ కుమార్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ధరంకార్ కిషోర్, బిజెపి పార్టీ, జిల్లా మండల నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీను నాయక్, రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దాసు శ్రీనివాస్ గుప్తా ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కసిరెడ్డికి క్యాబినెట్‌లో స్థానం కల్పించాలి

### –జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎగిరిశెట్టి సత్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 26) ప్రజల సంక్షేమం అభివృద్ధి కాంక్షిస్తూ నిస్వార్ధంగా నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి క్యాబినెట్ లో స్థానం కల్పించాలని శెట్టిపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎగిరిశెట్టి సత్యం కోరారు. బుధవారం మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఆయనకు మంత్రి పదవి ఇస్తే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ చేపట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతూ అభివృద్ధిని కాంక్షించే కసిరెడ్డి ని సీనియర్ ప్రజా ప్రతినిధుల జాబితాలో మంత్రి పదవి ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యాసంస్థలు నెలకొల్పి ఎందరో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యా శాఖపై, విద్యపై అపూర్వ అనుభవం ఉన్న విద్యావంతుడైన ఆయనకు విద్యాశాఖ మంత్రి పదవి కేటాయిస్తే రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం కసిరెడ్డికి విద్యాశాఖ మంత్రి కేటాయించి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సత్యం విజ్ఞప్తి చేశారు.

# యువత బెట్టింగ్‌లతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

### –బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 26)ః యువత బెట్టింగ్‌లకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... యువత బెట్టింగ్ వ్యసనానికి గురవుతుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. లోన్‌యాప్‌ల కారణంగా ఎంతో మంది యువత అప్పుల పాలయ్యారని ఆవేధన వ్యక్తం చేశారు. అప్పుల కారణంగా ఇటీవల యువత ఆత్మహత్యలకు పాల్పడుతుండటం బాధ కలిగిస్తుందన్నారు. క్రికెట్ బెట్టింగ్ జోలికి యువత వెళ్లోద్దని, ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లను ప్రభుత్వం నిషేదించిందన్నారు. ప్రభుత్వం ఐపీఎల్ నడుస్తుండటంతో యువత బెట్టింగ్‌లపై మొగ్గు చూపే అవకాశం ఉంటుందన్నారు. బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. యువత అప్రమత్తంగా ఉండాలని, బెట్టింగ్ వ్యసనానికి లోనై జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.

# అప్సర కేసు నిందితులకు యావజీవ కారాగారం



శంషాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 26) : గతంలో 2023లో శంషాబాద్లో సంచలనం సృష్టించిన అప్సర కేసు నిందితుడికి యవజీవ ఖైదు విధించింది ఎల్బీ నగర్ సెషన్స్ కోర్టు. ప్రియురాలు అప్సర హత్య కేసులో పూజారి వెంకట సాయి సూర్య కృష్ణకు జీవిత ఖైదు సాక్ష్యాలను తారుమారు చేసినందుకు జీవిత ఖైదుతో పాటు 7 ఏళ్ల జైలు శిక్ష సరూర్ నగర్ లో అప్సర అనే యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి వివాహేతర సంబంధం పెట్టుకున్న వెంకట సాయి సూర్య కృష్ణ పెళ్లి చేసుకోమని అడగడంతో 2023లో అప్సరను కారులో తీసుకెళ్లి హత్య చేసి సెప్టిక్ ట్యాంక్‌లో మృతదేహాన్ని పూడ్చిన పూజారి వెంకట సాయి సూర్య కృష్ణకు జీవిత ఖైదు విధించింది కోర్టు అప్సర కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## చందనవెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు స్పీకర్ కు ఆహ్వానం - పామెన భీమ్ భరత్



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 26 ) :షాబాద్ మండలం చందన వెల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ని చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ ఆధ్వర్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సత్కరించి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి చందన వెళ్ళి గ్రామస్తులు ఆహ్వానించారు ....మరియు వీరితో పాటుగా పాల్గొన్న చేవెళ్ళ స్వామి , బాల కృష్ణ ,నరేష్ , ప్రవీణ్ ,మల్లేష్ ,వెంకటేష్ , శ్రీహరి , వెంకటయ్య ,మల్లేష్ , శ్రీకాంత్ , కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

### సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



శంకరపల్లి మేజర్ న్యూస్ (మార్చు 26) రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లిలోని స్థానిక అతిథి గృహంలో మండల నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొండకల్ తండాలో సర్వేనెంబర్ 392లో 217 ప్రభుత్వ భూమిని అపర్ణ డెవలపర్స్ యజమాన్యం ఆక్రమించిందని అన్నారు. ఈ సర్వే నెంబర్ను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చాలని అన్నారు. సర్వేనెంబర్ 363, 369, 377, 391 లలో గల భూమిపై గిరిజనలు అనేక సంవత్సరాల నుండి ఆధారపడి బతుకుతున్నారని, ఈ భూమిని విక్రమ్ రెడ్డి, అపర్ణ డెవలపర్స్ యజమాన్యం దురాక్రమం చేస్తున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతోనే వారు భూములను కాజేయాలని చూస్తున్నారని అన్నారు. వెంటనే ఆ భూమిని గిరిజనులకు అప్పగించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేష్, శ్రీనివాస్, రాములు, ఎల్లారెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రజలంతా కలిసిమెలిసి సోదరాభావంతో జరుపుకోవాలి

★పీస్‌కమిటీ సమావేశంలో కడ్తాల్ సి.ఐ శివప్రసాద్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 26): రంజాన్, ఉగాది పండుగలను పురస్కరించుకొని కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో పీస్‌కమిటి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, హిందూ, ముస్లీం మతాలకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఈ మాసాంతంలో వచ్చే ఉగాది, రంజాన్ పండుగలను కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి సోదరాభావంతో జరుపుకోవాలని కోరారు. మతసామరస్యానికి ప్రతీక అయిన పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకొని ప్రజలందరు పోలీసుశాఖకు సహకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీస్ కమిటి సభ్యులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, హిందూ, ముస్లీం, మైనార్టీ సంఘాల నేతలు మహ్మద్ జాను, జహంగీర్‌అలీ, ఆనంద్, తులసీరాంనాయక్ పాల్గొన్నారు.

# వాఫ్ఘ బక్రీ ఫౌండేషన్ సహకారంతో అక్షయపాత్ర సేవలు మరింత విస్తృతం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26): వాఘ్ బక్రీ ఫౌండేషన్ సహకారంతో అక్షయపాత్ర సేవలు మరింత విస్తృతం చేయడం జరుగుతుందని తెలుగు టెలివిజన్ ప్రముఖురాలు, బ్రాండ్ అంబాసిడర్ సుమ కనకాల, అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షుడు సత్య గౌర చంద్రదాస్‌లు అన్నారు. బుధవారం వాఘ్ బక్ర్ ఫౌండేషన్ ప్రత్యేకంగా తయారుచేసిన తొమ్మిది డెలివరీ వాహనాలను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ వాహనాల ద్వారా హైదరాబాద్, నెల్లూరు ప్రాంతాల్లో 205 కుపైగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 10,500 మంది పిల్లలకు భోజనాన్ని సమయానికి అందించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముందుకు వచ్చిన వాఘ్ బక్రీ టీ గ్రూప్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.